కలం నిఘా
WWW.KALAMNIGHA.COM
తెలుగు దినపత్రిక
హైదరాబాద్ శనివారం 12 అక్టోబర్ 2024
సంపుటి: 14, సంచిక: 189, పేజీలు 8, వెల: 4.00
Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam




## దసరా శుభాకాంక్షలు

పాఠకులకు, ప్రకటనకర్తలకు, శ్రేయోభిలాషులకు కలం నిఘా దసరా శుభాకాంక్షలు. పండుగ సందర్భంగా నేడు మా కార్యాలయానికి సెలవు. కావున ఆదివారం పత్రిక వెలువడదు. పునఃదర్శనం సోమవారం.



- మేనేజ్‌మెంట్


### వర్గీకరణకు జస్టిస్
## షమీమ్ అక్తర్ కమిషన్ నియామకం

హైదరాబాద్ అక్టోబర్11(నిఘా న్యూస్) రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణకు సంబంధించి.. కాంగ్రెస్ ప్రభుత్వం ఏకసభ్య కమిషన్‌ను నియమించింది. హైకోర్టు విశ్రాంత జడ్జి జస్టిస్ షమీమ్ అక్తర్‌ను కమిషన్ చైర్మన్‌గా ప్రభుత్వం నియమించింది. 60 రోజుల్లో నివేదిక సమర్పించాలని కమిషన్‌కు ప్రభుత్వం సూచించింది. సుప్రీంకోర్టు తీర్పునకు అనుగుణంగా ఎస్సీ కులాల వర్గీకరణ అమలుకు నియమించిన ఏకసభ్య

..మిగతా 2లో

# పద్ధతి పాడూ లేని మూసి ప్రక్షాళన

### మూసీలో పేదల ఇండ్లు కూల్చడానికి బీజేపీ వ్యతిరేకం
### అన్ని అనుమతులు ఇచ్చి ఇప్పుడు కూలుస్తామనడం దారుణం
### నగరంలోని మురికి అంత మూసీలోనే
### 370 ఆర్టికల్ ముగిసిన చరిత్ర.. మీడియాతో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



హైదరాబాద్ అక్టోబర్ 11(నిఘా న్యూస్) మూసీ పరివాహక ప్రాంతాల్లో పేదోళ్ల ఇళ్లు కూల్చడాన్ని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి మరోసారి ఖండిరచారు. వారికి బీజేపీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. మూసీ పరివాహక ప్రాంతాల్లో ప్రజలు ఎంతో కష్టపడి చిన్నచిన్న స్థలాలు కొనుక్కున్నారని, వారికి ప్రభుత్వమే అన్నీ అనుమతులు ఇచ్చి ఇప్పుడు కూలుస్తామని చెప్పడం దారుణమని ఆయన అన్నారు. కూల్చివేతలు అంత ఈజీ కాదని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డే స్వయంగా మూసీ ప్రాంతంలో పర్యటించి ప్రజలను ఒప్పించాలని డిమాండ్ చేశారు. మూసీ రిటర్నింగ్ వాల్ నిర్మించి కూడా సుందరీకరణ చేయెచ్చని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. అన్నీ డ్రైనేజీలు మూసీలోనే కలుస్తున్నాయని, కనీసం శుద్ధి జరగకుండా నేరుగా నదిలోనే మురుగునీరు కలుస్తోందని ఆయన చెప్పారు. గంగా నదిపై కేంద్ర ప్రభుత్వం అతి తక్కువ ఖర్చుతో శుద్ధి చేస్తున్న విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. మూసీ సుందరీకరణకు రూ.1.50లక్షల కోట్లు అవసరం లేదని స్పష్టం చేశారు. రేస్ కోర్స్ స్థలం అమ్మేసి మరీ సుందరీకరణ చేయడం సరైంది కాదని అభిప్రాయపడ్డారు. ఎలాన్ లేకుండా

..మిగతా 2లో

### సున్నా సీట్లొచ్చినా మారని
# కేసీఆర్ తీరు

### ఒక్కో స్కూల్ భవనం 150 కోట్లతో 25 ఎకరాల్లో నిర్మాణం



- ఐదు వేల పాఠశాలలను మూసేసిన ఘనుడు
- లక్షల కోట్లు అప్పులు చేసినా.. టీచర్ల నియామకం చేపట్టలే
- భారాసకు మాత్రం 33 జిల్లాల్లో పార్టీ కార్యాలయాలు నిర్మించుకున్నారు
- ఎస్సీ, ఎస్టీలు ఇంకా బానిసలుగానే బతకాలని భావిస్తున్న ప్రవీణ్
- విద్యార్థుల భవిష్యత్ కోసమే యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్
- కొందుర్గు గురుకుల స్కూల్‌లో సీఎం రేవంత్ రెడ్డి



**పేదలంతా గొర్రెలు, బర్రెలు, చేపలు పెంచుకుంటూ బతకాలన్నదే కేసీఆర్ ఆశయం**

రంగారెడ్డి, అక్టోబర్ 11(నిఘా న్యూస్) తెలంగాణలో ఉన్న ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందించడమే ఈ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. వైద్య సదుపాయాలను మెరుగుపరిచి ఆరోగ్య తెలంగాణను ఆవిష్కరిస్తామన్నారు. గత కెసిఆర్ ప్రభుత్వం లక్షల కోట్లు అప్పు చేయడమే గాకుండా విద్యారంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని అన్నారు. దాదాపు ఐదువేల పాఠశాలలను మూసేసిందని అన్నారు. రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని కొందుర్గులో యంగ్ ఇండియా సమీకృత గురుకుల పాఠశాల నిర్మాణానికి సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఒక్కో స్కూల్ భవనాన్ని రూ.150 కోట్లతో 25 ఎకరాల్లో నిర్మిస్తున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా కొందుర్గులో ఏర్పాటు చేసిన సభలో సీఎం మాట్లాడారు. చదువుకున్న విద్యార్థుల కొలువుల గురించి కేసీఆర్ ఎప్పుడైనా ఆలోచించారా అని ప్రశ్నించారు. పేదలంతా గొర్రెలు, బర్రెలు, చేపలు పెంచుకుంటూ బతకాలని కేసీఆర్ భావించారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అందరి పార్టీ, ఇది పేదల ప్రభుత్వం. లోక్‌సభ ఎన్నికల్లో భారాసకు సున్నా సీట్లు వచ్చినా వారి ఆలోచనా విధానం మారలేదు. కేసీఆర్ గురుకుల

..మిగతా 2లో



### ఆత్మలతో మాట్లాడే అలవాటు
# జగన్‌కు పోనట్లుంది

**రెడ్‌బుక్‌కు జగన్ ఇన్‌స్పైర్ అయ్యారు**
**వారు ఏ బుక్ పెట్టుకున్నా అభ్యంతరం లేదు**
**చట్టాలను ఉల్లంఘించే వారిపై చర్యలు తప్పవు**
**కియాతో అనంతలో నిరుద్యోగ సమస్య తీర్చగలిగాం**
**మీడియాతో మంత్రి నారా లోకేశ్**

అమరావతి అక్టోబర్ 11(నిఘా న్యూస్) రాష్ట్రంలో రెడ్ బుక్ యాక్షన్ మొదలైందని, చట్టాన్ని ఉల్లంఘించి ఫేక్ న్యూస్ ప్రచారం చేసే వాళ్లపై కఠిన చర్యలు ఉంటాయని, చట్టాన్ని ఉల్లంఘించిన బ్యాచ్‌కు రెడ్ బుక్‌లో తమ పేరు ఉందో లేదో అనే కంగారు ఉందని విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ అన్నారు. సాగు సాధ్యం కాని ప్రాంతంలోనూ కార్లు పరిగెత్తించిన ఘనత సీఎం చంద్రబాబుదని మంత్రి లోకేశ్ తెలిపారు. మంగళగిరి పరిధిలోని కియా కార్ల షోరూమ్‌ను ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఇది ప్రారంభం మాత్రమేనని భవిష్యత్తులో మరిన్ని పరిశ్రమలు వస్తాయన్నారు. కరవు ప్రాంతం అనంత గడ్డ పైకి కియా రావడానికి చంద్రబాబు కారణమని చెప్పారు. యాక్షన్ అయితే అనివార్యమని, వైసీపీ వాళ్లు ఏ పుస్తకం పెట్టుకున్నారో వాళ్లకే స్పష్టత లేదని, కానీ తన నుంచీ ఇన్స్పైర్ అయ్యారని అర్థమైందన్నారు. రాయలసీమ తయారీ రంగానికి, ఉత్తరాంధ్ర సేవా రంగానికి కేంద్రాలుగా మారనున్నాయని, పరిపాలన ఒకే దగ్గర ఉండాలి, అభివృద్ధి వికేంద్రీకరణ అన్ని ప్రాంతాలకు జరగాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని మంత్రి లోకేష్ స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వంపై నమ్మకంతో

..మిగతా 2లో



## హమ్మయ్య.. విమానం సేఫ్ ల్యాండ్

### 141 మంది క్షేమం

తిరుచ్చి, అక్టోబర్ 11 (నిఘా న్యూస్) తమిళనాడు తిరుచిరాపల్లి నుంచి షార్జా వెళ్తున్న ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ విమానం హైడ్రాలిక్స్ ఫెయిల్యూర్ సమస్యని ఎదుర్కొంది. తాజాగా విమానం తిరుచ్చిలో సురక్షితంగా ల్యాండ్ అయింది. దీంతో అధికారులు, ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు. తిరుచ్చి నుంచి టేకాఫ్ అయిన వెంటనే పైలట్ సమస్యను గుర్తించి ఎమర్జెన్సీ ల్యాండింగ్ ప్రకటించారు. విమానంలో మొత్తం 141 మంది ప్రయాణికులతో సాయంత్రం 5.40 గంటలకు టేకాఫ్ అయింది. విమానంలో ఇంధనం


..మిగతా 2లో

### కలియుగ వైకుంఠాన్ని
# తలపిస్తున్న తిరుమల

### తిరుమలలో ముగింపు దశకు బ్రహ్మోత్సవాలు

తిరుమల అక్టోబర్ 11(నిఘా న్యూస్) తిరుమలలో ముగింపు దశకు బ్రహ్మోత్సవాలు చేరుకున్నాయి. శుక్రవారం చక్రతాళ్వార్‌కు స్నానం చేయిస్తారు. కోనేటిలో భక్తుల స్నానాలకు ఏర్పాట్లు చేశారు. మరోవైపు శ్రీవారి బ్రహ్మోత్సవాల సందర్భంగా టీటీడీ విద్యుత్ శాఖ తిరుమలలో ఏర్పాటు చేసిన విద్యుత్ అలంకరణలతో తిరుమల కొండ వైకుంఠాన్ని తలపిస్తోంది. వైకుంఠం భువికి దిగివచ్చిందా అన్న చందంగా విద్యుత్ కాంతులతో తిరుమల కొండ భక్తులను కనువిందు చేస్తోంది. శ్రీవారి బ్రహ్మోత్సవాల సందర్భంగా వాహన సేవలను వీక్షించేందుకు వచ్చిన లక్షలాదిమంది భక్తులను ఆకట్టుకునేందుకు శ్రీవారి ఆలయాన్ని ప్రత్యేకమైన పార్కన్ , ఫకాడ్ లైటింగ్ తో టీటీడీ అలంకరించింది. రంగు రంగుల కాంతులతో శ్రీవారి ఆలయ గోడలను, మహాద్వార గోపురం, మాడ వీధులు, ముఖ్యమైన కూడళ్లు,

..మిగతా 2లో





### జిఎస్టీ స్కామ్‌లో మాజీ సిఎస్
## సోమేశ్‌పై ఈడీ గురి

2



2

### రాష్ట్ర వ్యాప్తంగా
## స్కూళ్ల పండగ

ఇంటిగ్రేటెడ్ స్కూళ్లకు అట్టహాసంగా శంకుస్థాపనలు
పేద విద్యకు కట్టుబడి ఉన్నామని మంత్రుల ప్రకటన



## పత్రికా ప్రకటనల్లో భారీ అవినీతి

### అన్నింటిపైనా విచారణ చేయిస్తున్నాం
### కొత్త ఛాంబర్‌లోకి ప్రవేశించిన మంత్రి పార్థసారథి

అమరావతి అక్టోబర్11(నిఘా న్యూస్) గత ప్రభుత్వ హయాంలో పత్రికల కొనుగోళ్లు, ప్రకటనల విషయంలో అవతవకలు జరిగాయని, నిధులు అక్రమంగా మళ్లాయని మంత్రి కొలుసు పార్థసారధి అన్నారు. శుక్రవారం మంచి రోజు కావడంతో ఆయన

..మిగతా 2లో

### లెబనాన్ శాంతి పరిరక్షణ దళంపై
## దాడులు

ఆందోళన వ్యక్తం చేసిన భారత్


2

### ఇందిరమ్మ ఇళ్ల పంపిణీకి
## కీలక ముందడుగు



ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

2



2

## దుర్గమ్మ వారి హంస వాహన సేవ రద్దు

కృష్ణా నదిలో నీటి ప్రవాహం కారణంగా నిర్ణయం

### సమగ్ర కుల గణనకు
## జీవో విడుదల

రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపిన విక్రమ్ గౌడ్

2

## వర్గీకరణకు జస్టిస్ షమీమ్ అక్తర్ కమిషన్ నియామకం

**మొదటి పేజీ తరువాయి...**

కమిషన్ 60 రోజుల్లోనే నివేదిక ఇవ్వాలని, ఆ తర్వాతే ఉద్యోగ నియామకాలకు సంబంధించి కొత్త నోటిఫికేషన్లు వేయాలని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఉపకులాల వారీగా ఎస్సీల వెనుకబాటు తనాన్ని కమిషన్ అధ్యయనం చేయనుంది. ఎస్సీ వర్గీకరణ కోసం 2011 జనాభా లెక్కలను పరిగణనలోకి తీసుకొని, ఏకసభ్య కమిషన్ 60 రోజుల్లో నివేదిక సమర్పించాలని గడువు నిర్దేశించారు. కమిషన్‌కు అవసరమైన సమాచారాన్ని అన్ని విభాగాల నుంచి అందేలా చూడాలని సీఎస్‌కు సూచించారు. మంత్రివర్గ ఉప సంఘానికి అందిన వినతులపైనా సమావేశంలో చర్చించడంతో పాటు, వాటన్నింటినీ ఏకసభ్య కమిషన్‌కు అందించాలని నిర్ణయించారు. క్షేత్రస్థాయి నుంచి విజ్ఞప్తులు, ఫిర్యాదుల స్వీకరణకు ఉమ్మడి పది జిల్లాల్లో ఒకోరోజు పర్యటించేందుకు ఏర్పాట్లు చేయాలని సీఎం ఆదేశించారు.

## సమగ్ర కుల గణనకు జీవో విడుదల

**హైదరాబాద్ అక్టోబర్ 11 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో సమగ్ర కులగణన చేపట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం ఈరోజు జి ఓ నంబర్ 18 ను విడుదల చేసింది. కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొస్తే బీసీ కులగలను చేస్తామని కామారెడ్డి డిక్లరేషన్ లో తెలిపిన కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక బీసీ డిక్లరేషన్ అమలు చేయాలని బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అనేక ఉద్యమాలు చేయడం జరిగింది. స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ బీసీ సంఘాలను పిలిపించి దాదాపు 25 నిమిషాలు చర్చించిన తర్వాత 60 రోజు్రోజులలో కుల గణన నిర్వహించిన తర్వాతేనే స్థానిక సంస్థలకు ఎన్నికలకు వెళ్తామని స్పష్టంగా హామీ ఇవ్వడం జరిగింది. సమగ్ర కులగణను ప్రణాళిక శాఖ ( ప్లానింగ్ డిపార్టుమెంట్ ) ద్వార 60 రోజుల్లో చేపట్టాలని జీవోలో స్పష్టంగా పేర్కొంది. కాగా కులగణనపై నిన్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ అధ్వర్యంలోని బిసి ప్రతినిధుల బృందం కలిసిన 24 గంటల్లోపే జీవో విడుదల కావడం పట్ల బిసి సామాజిక వర్గాలు హర్షం వ్యక్తపరిచారు. రాహుల్ గాంధీకి, రేవంత్ రెడ్డి కి, మహేష్ కుమార్ గౌడ్ కి, పొన్నం ప్రభాకర్ కి బీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షుడు విక్రమ్ గౌడ్ ధన్యవాదాలు తెలిపారు.

## జిఎస్టీ స్కామ్‌లో మాజీ సిఎస్ సోమేశ్‌పై ఇడి గురి

**హైదరాబాద్ అక్టోబర్ 11(నిఘా న్యూస్)** బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన జీఎస్టీ స్కాం కేసులోకి ఈడీ రంగప్రవేశం చేసింది. కెసిఆర్ ప్రభుత్వ హయాంలో జరిగిన జీఎస్టీ స్కామ్ పై ఈడీ కేసు నమోదు చేసింది. జీఎస్టీ చెల్లింపుల్లో రూ.46 కోట్ల మేర అవకతవకలు జరిగినట్లు ఈడీ గుర్తించింది. ఈసీఐఆర్ నమోదు చేసి దర్యాప్తును ప్రారంభించింది. ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్, ఐజీఎస్టీ, సెస్ తదితరాలకు సంబంధించి చోటు చేసుకున్న ఈ గోల్‌మాల్‌లో ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి సోమేశ్‌కుమార్‌తో పాటు వాణిజ్య పన్నుల శాఖ అధికారులు నిందితులుగా ఉన్నట్టు తేలింది. సోమేశ్ కుమార్ కనుసన్నల్లోనే స్కాం జరిగినట్టు పోలీసులు భావిస్తున్నారు. ఈడీ విచారణలో ఎవరెవరు బయటికి వస్తారన్నది ఆసక్తికరంగా మారింది.త ప్రభుత్వ హయాంలో బోగస్ ఇన్వాయిస్‌లను సృష్టించి, పెద్ద ఎత్తున ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ ను క్లెయిమ్ చేసినట్లు వాణిజ్య పన్నుల శాఖ ఆడిట్‌లో గుర్తించింది. ఈ కేసులో వస్తువులు సరఫరా చేయక పోయినా బోగస్ ఇన్వాయిస్ లను సృష్టించారని అధికారులు గుర్తించారు. 70 కంపెనీల ఐజీఎస్టీ చెల్లింపుల్లో భారీగా అవకతవకలకు పాల్పడడమే కాకుండా ఐజీఎస్టీ కింద రూ.1000 కోట్ల మేర అక్రమంగా ఇన్‌పుట్ టాక్స్ క్రెడిట్ బదిలీ చేసినట్లు రాష్ట్ర వాణిజ్యపన్నుల శాఖ ఆడిట్లో తేలింది. దీనిపై ఆ శాఖ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ప్రాథమికగా విచారించిన సీసీఎస్ పోలీసులు ఏడుగురిపై కేసు నమోదు చేశారు. వాణిజ్య పన్నుల శాఖ అదనపు కమిషనర్ ఎస్‌వీ కాశీ విశ్వేశ్వరరావు, డిప్యూటీ కమిషనర్ ఏ శివరామప్రసాద్, అసిస్టెంట్ ప్రొఫెసర్ శోభన్‌బాబు, జీఎస్టీ సాఫ్ట్‌వేర్‌ను తయారు చేసిన ప్లింటో టెక్నాలజీని ఎఫ్‌ఐఆర్‌లో నిందితులుగా చేర్చారు. ఈ కేసులో మాజీ సీఎస్ సోమేశ్ కుమార్ ఏ5 గా ఉన్నారు. ఇది వందల కోట్ల వ్యవహారం కాదని, మొత్తం స్కామ్ రూ.వేల కోట్లలో ఉంటుందని ప్రభుత్వం ప్రాథమికంగా నిర్ధారణకు వచ్చి సమగ్ర దర్యాప్తు కోసం సీఐడీకి అప్పగించింది. దేశవ్యాప్తంగా 220 కన్నా ఎక్కువ కంపెనీలు నకిలీ బిల్లులు సృష్టించి ఇన్‌పుట్ టాక్స్ క్రెడిట్ పొందాయని ఈడీ భావిస్తోంది. ఇందులో తెలంగాణకు చెందినవి కూడా ఉన్నట్టు తెలుస్తోంది. ఈ మేరకు ఇటీవలే అహ్మదాబాద్‌లో ఏడుగురిని పోలీసులు అరెస్టు చేశారు. వారిలో ఒక జర్నలిస్టు కూడా ఉండటం గమనార్హం. ప్రభుత్వ ఖజానాకు తీవ్ర నష్టం జరిగిందని భావించిన ఇడి ఈ వ్యవహారంలోకి ఎంట్రీ ఇచ్చింది.

## దుర్గమ్మ వారి హంస వాహన సేవ రద్దు

**విజయవాడ అక్టోబర్ 11(నిఘా న్యూస్)** దసరా నవరాత్రులు శనివారంతో ముగియ నున్నాయి. ఈ నేపథ్యంలో చివరి రోజు నిర్వహించే దుర్గమ్మ వారి హంస వాహనం సేవను ప్రభుత్వం రద్దు చేసింది. అమ్మవారి జలవిహారం రద్దు కావడంతో అందుకు అనుగుణంగా ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తుంది. కృష్ణా నదిలో నీటి ప్రవాహ స్థాయి అధికంగా ఉంది. అలాగే ఎగువ ప్రాంతం నుంచి దాదాపు 40 క్యూసెకుల వరద నీరు నదిలో ప్రవహిస్తుంది. ఈ నేపథ్యంలో అమ్మ వారి జల విహారాన్ని రద్దు చేసినట్లు ప్రభుత్వం ఓ ప్రకటనలో తెలిపింది. దాంతో దసరా చివరి రోజు దుర్గా ఘాట్‌లోని గంగా సమేత శ్రీదుర్గామల్లేశ్వర స్వామి వారి దేవాలయంలో పూజా కైంకర్యాలను దేవస్థానం అధికారులు నిర్వహించనున్నారు. అందుకోసం దేవాదాయ శాఖతోపాటు నీటి పారుదల శాఖ అధికారులు సంయుక్తంగా పనులు చేపట్టారు. ప్రతి ఏడాది దసరా చివరి రోజు కృష్ణానదిలో అమ్మవారు జల విహారం చేస్తారు. కన్నుల పండువగా జరిగే ఈ కార్యక్రమాన్ని వీక్షించేందుకు తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి అమ్మ వారి భక్తులు భారీగా విజయవాడ చేరుకునేవారు. అయితే కృష్ణా నదిలో నీటి ప్రవాహం కారణంగా ఈ ఏడాది అమ్మ వారి జలవిహారాన్ని నిలిపివేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. అదీకాక ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరద కారణంగా విజయవాడకు వరద నీరు పోటెత్తింది. దీంతో విజయవాడ నగరంలోని పలు ప్రాంతాలు వరద నీటిలో చిక్కుకు పోయాయి. ఈ నేపథ్యంలో చంద్రబాబు ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టింది. అందులోభాగంగా సహాయక చర్యలు చేపట్టింది.

## ఇందిరమ్మ ఇళ్ల పంపిణీకి కీలక ముందడుగు

**హైదరాబాద్ అక్టోబర్11(నిఘా న్యూస్)** దసరా పండుగ వేళ తెలంగాణ ప్రజలకు రేవంత్ రెడ్డి సర్కార్ మరో తీపికబురు వినిపించింది. తెలంగాణలో నిరుపేదలు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలులో మరో కీలక ముందడుగు పడింది. త్వరలోనే ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ ప్రారంభిస్తామంటూ మంత్రులు చాలా రోజులుగా చెప్తూ వస్తుండగా.. ప్రజల్లో ఓ ఉత్కంఠ నెలకొంది. అయితే.. ఆ ఉత్కంఠకు తెరదించుతూ కీలక నిర్ణయం తీసుకుంది ప్రభుత్వం. ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలుకు అవసరమైన విధివిధానాలను ప్రకటించేందుకు రేవంత్ రెడ్డి సర్కార్ సిద్ధమైంది. త్వరలోనే అర్హులను కూడా ఎంపిక చేసి వారికి మంజూరు పత్రాలను ఇవ్వాలని యోచిస్తోంది. అయితే... ఈ పథకాన్ని పకడ్బంధీగా అమలు చేసేందుకు గానూ.. గ్రామాలు, మున్సిపాలిటీల్లో ఇందిరమ్మ కమిటీలు ఏర్పాటు చేయాలని భావించిన సర్కారు.. అందుకు సంబంధించిన జీవో జారీ చేసింది. ఈ మేరకు అధికారులకు ఉత్తర్వులు కూడా జారీ చేసింది. ఈ గ్రామ కమిటీలో గ్రామ సర్పంచ్ ఛైర్మన్‌గా ఏడుగురు సభ్యులుండగా.. కన్వీనర్‌గా పంచాయతీ కార్యదర్శి వ్యవహరిస్తారు. ఈ ఏడుగురు సభ్యుల్లో మహిళ సంఘాల నుంచి ఇద్దరు ఉండనుండగా.. ఎస్సీ, బీసీ సభ్యులు ఉండేలా జాగ్రత్త పడాలని ఉత్తర్వుల్లో ప్రభుత్వం సూచించింది.

# సున్నా సీట్లొచ్చినా మారని కెసిఆర్ తీరు

**మొదటి పేజీ తరువాయి...**

పాఠశాలలకు ఎక్కడా సరైన భవనాలు నిర్మించలేదు. పేద విద్యార్థులు, చదువుకునే బడులు, హాస్టళ్లు, గురుకుల పాఠశాలలను పట్టించుకోలేదు. భారాసకు మాత్రం 33 జిల్లాల్లో పార్టీ కార్యాలయాలు నిర్మించుకున్నారు. చదువుకునే విద్యార్థులను కూడా కేసీఆర్ కులాల వారీగా విభజించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ అంటూ వేర్వేరుగా గురుకులాలు పెట్టారు. గత ప్రభుత్వం 5వేల ప్రభుత్వ పాఠశాలలను మూసివేసింది. దీంతో గ్రామీణ ప్రాంత విద్యార్థులు విద్యకు దూరం అవుతున్నారు. కొన్నేళ్లుగా బదిలీలు, పదోన్నతులు లేకపోవడంతో టీచర్లలో అసహనం ఏర్పడిరది. ఈ ప్రభుత్వం 21వేల మంది టీచర్లకు పదోన్నతులు ఇచ్చి ఒక నమ్మకం కలిగించిందని సీఎం వివరించారు. ఇదిలావుంటే ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల నిర్మాణాన్ని ఆర్ఎస్ ప్రవీణ్ ఎందుకు తప్పుపడుతున్నారని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సూటిగా ప్రశ్నించారు. బీఆర్ఎస్‌లో చేరగానే ఆర్ఎస్ ప్రవీణ్ ఆలోచన విధానం మారిందని రేవంత్ అన్నారు. ఎస్సీ, ఎస్టీలు ఇంకా బానిసలుగానే బతకాలని భావిస్తున్నారా అని సీఎం నిలదీశారు. పదేండ్లలో బర్రెలు, గొర్రెలు ఇచ్చారే తప్ప మంచి చదువు ఇచ్చారా అని సీఎం ప్రశ్నించారు. విద్యా వ్యవస్థలో మార్పులపై ఎంతో ఆలోచించామని, నిపుణులు, మేధావులతో ఎంతో చర్చించానని సీఎం చెప్పారు. మేధావులతో చర్చించాకే ఈ స్కూళ్ల నిర్మాణానికి నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్యను అందిస్తామని, విద్యా ప్రమాణాలు పెంచడమే తమ ప్రభుత్వ లక్ష్యమని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. గత ప్రభుత్వం 5 వేల ప్రభుత్వ స్కూళ్లను మూసివేసిందని, పేదలను విద్యకు దూరం చేయాలని బీఆర్ఎస్ కుట్ర పన్నిందని సీఎం ఆరోపించారు. ఎలాంటి వివాదం లేకుండా టీచర్ల బదిలీలు చేపట్టామని, అర్హులైన టీచర్లందరికీ ప్రమోషన్లు, బదిలీలు చేశామని డీఎస్సీ నియామకాలను గుర్తు చేశారు. విద్యార్థుల భవిష్యత్ కోసమే యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్‌ను తీసుకొచ్చినట్లు సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. బుర్రా వెంకటేశం లాంటి వ్యక్తులు రెసిడెన్షియల్ స్కూళ్లలోనే చదివారని గుర్తుచేశారు. రూ.22 లక్షల కోట్లు ఖర్చు చేసిన కేసీఆర్ పాఠశాలలను బాగు చేయలేదని సీఎం రేవంత్ రెడ్డి విమర్శించారు. పదేండ్లలో కేసీఆర్ రూ.7 లక్షల కోట్లు అప్పు చేశారని, రెసిడెన్షియల్ స్కూళ్లలో మౌలిక వసతులు కల్పించాలనే కనీస ఆలోచన చేయలేదని కేసీఆర్ పాలనపై సీఎం రేవంత్ మండిపడ్డారు. రేవంత్ సర్కార్ 28 ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్న సంగతి తెలిసిందే. స్థానిక ఎమ్మెల్యే తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రాష్ట్ర వ్యాప్తంగా స్కూళ్ల పండగ

**హైదరాబాద్ అక్టోబర్ 11(నిఘా న్యూస్)** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సిద్ధం చేస్తున్న ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్స్ స్కూళ్ల భవనాలకు శంకుస్థాపనలు జరిగాయి. రాష్ట్రంలోని దాదాపు 28 అసెంబ్లీ నియోజకవర్గాల్లో భవనాల నిర్మాణానికి మంత్రులు, కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు పునాదిరాయి వేశారు. రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్‌లోని కొందుర్గులో ఏర్పాటు చేయనున్న బడి భవనాలకు ముఖ్యమంత్రి భూమిపూజ చేశారు. మధిర నియోజకవర్గంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, ఖమ్మంలో పొంగులేటి శ్రీనివాస రెడ్డి పాల్గొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా షాద్‌నగర్,మధిర, కొడంగల్, ఖమ్మం, హుస్నాబాద్, నల్లగొండ, హుజూర్‌నగర్, మంథని, ములుగు, పాలేరు, వరంగల్, కొల్లాపూర్, అందోల్, చాంద్రాయణగుట్ట, మంచిర్యాల, భూపాలపల్లి, అచ్చంపేట్, స్టేషన్ ఘన్‌పూర్, తుంగతుర్తి, మునుగోడు, చెన్నూరు, పరకాల, నారాయణ్ ఖేడ్, దేవరకద్ర, నాగర్ కర్నూల్, మానకొండూర్, నర్సంపేట నియోజకవర్గాల్లో శంకుస్థాపనలు జరిగాయి. రంగారెడ్డి జిల్లా కొందుర్గు మండల కేంద్రంలో జరిగిన శంకుస్థాపన కార్యక్రమంలో ముఖమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఇక్కడ రూ.125 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటుకు భూమి పూజ చేశారు. నల్లగొండలోని గందంవారి గూడెంలో ఏర్పాటు చేయబోయే యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్‌కు కోమటిరెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కేసీఅర్‌పై విమర్శలు చేశారు. కేసీర్ ఫామ్‌హౌస్‌లో పడుకుంటే కేటీఆర్, హరీష్‌రావు మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. పదేళ్లలో ఒక్క టీచర్ ఉద్యోగం ఇవ్వలేదని కేవలం ఈ కాలంలో కేసీఆర్ కుటుంబం మాత్రమే బాగుపడిరదన్నారు. తాము మాత్రం ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ చేశామని, ఉద్యోగాలు ఇస్తున్నామని గుర్తు చేశారు. మహిళలకు వడ్డీ లేని రుణాలు కూడా త్వరలోనే ఇస్తామని తెలిపారు. ఖమ్మం రూరల్ మండలం పొన్నెకల్‌లో ఇంటిగ్రేటెడ్ స్కూల్‌కు భూమి పూజ చేసిన మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు గురించి వివరించారు. చిత్తశుద్ధితో పేదల అభివృద్ధి కోసం పాటు పడుతున్నామని అందుకే ఇలాంటి పాఠశాలలు 28 ఏర్పాటు చేస్తున్నట్టు చెప్పారు. మౌలిక సదుపాయలు కల్పించేందుకు అమ్మ ఆదర్శ పథకం కింద రూ.657 కోట్లు కేటాయించినట్టు వివరించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం స్కూళ్లు పెట్టి వసతులు కల్పించలేదన్నారు. ఇప్పుడు తాము మాత్రం రూ.125 నుంచి రూ.150 కోట్లతో అద్భుతమైన నిర్మాలు చేస్తున్నట్టు వెల్లడిరచారు. ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గంలోని లక్ష్మీపురంలో ఏర్పాటు చేయబోయే స్కూల్‌కు శంకుస్థాపన చేశారు డిప్యూటీ సీఎం మల్ల భట్టి విక్రమార్క. బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యావ్యవస్థను పూర్తిగా ధ్వంసం చేసిందన్నారు. వాటిని సరిచేందుకు ఇంటిగ్రేటెడ్ స్కూళ్లతో ప్రజల్లో ఐక్యతను పెంపొందించే ప్రయత్నం చేస్తున్నట్టు వెల్లడిరచారు. ఇక్కడ ప్రపంచ స్థాయి బోధన అందిస్తామన్నారు. మొదటి దశలో 28 ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లను ఏర్పాటు చేస్తున్న ప్రభుత్వ దశల వారీగా మిగతా నియోజకవర్గాల్లో కూడా కట్టిస్తామన్నారు. పెద్దపల్లి జిల్లాలోని మంథని మండలంలో అడవి సోమన్ పల్లి గ్రామంలో జరిగిన కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు పాల్గొన్నారు. రాష్ట్రంలో విద్యతోపాటు మిగతా రంగాల అభివృద్ధి కోసం తాము సంస్కరణలు తీసుకొస్తున్నామన్నారు శ్రీధర్ బాబు. ఓవైపు సంక్షేమ కార్యక్రమాలు అందిస్తూనే ఉద్యోగాలు భర్తీ చేస్తున్నామని తెలిపారు. పదేళ్ల పాటు అప్పులు పెరిగాయే తప్ప ప్రజలకు ఎలాంటి ప్రయోజనం కలగలేదని విమర్శించారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో మంత్రి పొన్నం శంకుస్థాపన చేశారు. పేదలకు ఉన్నత విద్యా కల్పించాలన్నదే కాంగ్రెస్ లక్ష్యమన్నారు. తొలి దశలో 28 నియోజకవర్గాల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్‌ను తీసుకురావాలని నిర్ణయించింది. ప్రస్తుతం ఉన్న గురుకులాలను కొనసాగిస్తూనే.. అత్యాధునిక వసతులతో సమీకృత భవనాలను నిర్మించే దిశగా అడుగులు వేస్తోంది. ఈ మేరకు యా నియోజకవర్గాలతో కూడిన జాబితాను విడుదల చేయడంతోపాటు సంబంధిత ఉత్తర్వులను జారీ చేసింది. ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గంలోని లక్ష్మీపురం వద్ద నిర్మించనున్న ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ మోడల్‌ను ఇప్పటికే ఖరారు చేశారు. సుమారుగా 20 ఎకరాల్లో అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్, తరగతి గదులు, ప్రయోగశాలలు, ఆట స్థలం, బాలబాలికలకు వేర్వేరు హాస్టళ్లు, టీచింగ్, నాన్‌టీచింగ్ స్టాఫ్ సిబ్బందికి నివాస సముదాయాలు ఏర్పాటు చేసేలా నమూనా రూపొందించారు. తరగతి గదుల్లో డిజిటల్ బోర్డులు, కంప్యూటర్ ల్యాబ్‌లు, క్రీడా మైదానాలు, యాంప్ థియేటర్ వంటి అధునాత సౌకర్యాలు కల్పిస్తారు. రెండు అంతస్తుల్లో క్లాస్ రూమ్‌లు, మూడు అంతస్తుల్లో బాలబాలికలకు వేర్వేరు హాస్టళ్లు, 5 అంతస్తుల్లో సిబ్బందికి వసతి సౌకర్యాలు.. ఇలా వేర్వేరు బ్లాక్‌లు ఏర్పాటు చేయనున్నారు. విద్యార్థుల మానసిక ఉల్లాసం కోసం క్రికెట్ గ్రౌండ్, ఫుట్‌బాల్ కోర్టు, బాస్కెట్‌బాల్, వాలీబాల్, టెన్నిస్ కోర్టులతోపాటు ఔట్‌డోర్ జిమ్, ఓపెన్ ఎయిర్ థియేటర్ ఏర్పాటు చేయనున్నారు. ఒక్కో గురుకులంలో 2,560మంది విద్యార్థులు ఉండేలా నిర్మాణాలు చేపట్టనున్నారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసే లైబ్రరీలో 5వేల పుస్తకాలను అందుబాటులో ఉంచనున్నారు. 900 మంది ఒకేసారి కూర్చుని భోజనం చేసేలా డైనింగ్ హాల్‌ను నిర్మించనున్నారు.

## ఆత్మలతో మాట్లాడే అలవాటు జగన్‌కు పోనట్లుంది

**మొదటి పేజీ తరువాయి...**

ఇప్పుడిప్పుడే పరిశ్రమలు పెట్టేందుకు పారిశ్రామిక వేత్తలు ముందుకొస్తున్నారని, బ్లూ బ్యాచ్ ఆగడాల వల్ల పరిశ్రమల స్థాపనకు ఇబ్బంది అనిపిస్తే ఎంతమాత్రం ఉపేక్షించమని మంత్రి లోకేష్ స్పష్టం చేశారు. వరదలొస్తే జగన్‌లా పరదాలు కట్టుకునట్లు సీఎం చంద్రబాబు అండ్ టీమ్ ఇంట్లో కూర్చోలేదన్నారు. మాజీ సీఎం జగన్‌కు ఆత్మలతో మాట్లాడే అలవాటు ఇంకా పోనట్లుందని ఎద్దేవా చేశారు. గతంలో ఇలానే ఆత్మలతో మాట్లాడి కియా తమ ఘనతే అన్నారని, ఇప్పుడు టీసీఎస్ గురించి ఏ ఆత్మతో మాట్లాడారని ప్రశ్నించారు. జగన్ హయాంలో తరిమేసిన పరిశ్రమలన్నీ మళ్లీ తెస్తున్నామని.. ఇందుకు లూలూ, అశోక్ ల్యెల్యాండ్ లే ఉదాహరణ అని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. మంత్రి లోకేశ్ ఇటీవల ముంబైలో టాటా సన్స్ బోర్డు చైర్మన్ నటరాజన్ చంద్రశేఖరన్ తో సమావేశం అయ్యారు. రాష్ట్రంలో ఐటీ, ఎలక్ట్రానిక్స్, ఫుడ్ ప్రాసెసింగ్, ఆటోమొబైల్ రంగాల్లో పెట్టుబడుల అవకాశాలపై ఇరువురు చర్చించారు. ఇంకోవైపు, హీరానందానీ సంస్థల డైరెక్టర్ హర్ష్ హీరానందానీతో సమావేశం అయినట్లు నారా లోకేశ్ ప్రకటించారు. రాయలసీమలో ఇండస్ట్రియల్ టౌన్‌షిప్ ఏర్పాటు, విశాఖలో గ్రేడ్ ఏ ఆఫీస్ స్పేస్‌లకు ఉన్న అవకాశాలపై చర్చించానని లోకేశ్ పేర్కొన్నారు. టీసీఎస్‌ను ఒప్పించి పెట్టుబడులు తేవడంతోనే సంతృప్తి చెందలేదు. ఇచ్చిన హామీ మేరకు 20 లక్షల ఉద్యోగాలు కల్పించి తీరుతాం. దేశంలో ఎక్కడ కియా కారు కనిపించినా మేడిన్ ఆంధ్రా అంటున్నారు. కియా వల్ల అనంతపురం జిల్లాలో తలసరి ఆదాయం గణనీయంగా పెరిగింది. విజన్ ఉన్న నాయకుడికి, విజన్ లేని నాయకుడికి మధ్య తేడా గుర్తించాలి. పెద్ద పరిశ్రమలను ఒప్పించి రాష్ట్రానికి తెస్తున్నాం. చిన్న పరిశ్రమలనూ ప్రోత్సహిస్తూ ఉపాధి కల్పనకు కృషి చేస్తున్నాం అని లోకేశ్ తెలిపారు. రోజుకు 70 కార్ల సర్వీస్ చేసేలా ఆధునిక వసతులతో ఇక్కడ కియా షోరూమ్ ఏర్పాటు చేశారు. ప్రారంభోత్సవంలో మంత్రులు మండిపల్లి రామ్‌ప్రసాద్, పార్థసారథి, ఎంపీ కేశినేని శివనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## పత్రికా ప్రకటనల్లో భారీ అవినీతి

**మొదటి పేజీ తరువాయి...**

తన పేషీలోకి ప్రవేశించారు. గత వైసీపీ ప్రభుత్వం అవినీతిలో విప్లవం సృష్టించిందని ఏపీ మంత్రి కొలుసు పార్థసారథి విమర్శించారు. అత్తారింటికి దారేది తరహాలో రాష్ట్రంలోని సంపద అంతా తన ఇంటికి వచ్చేలా గత పాలకులు ప్రణాళికలు రచించుకున్నారని ఎద్దేవా చేశారు. సచివాలయంలోని నాలుగో బ్లాక్ మొదటి అంతస్తులోని తన కార్యాలయంలో శుక్రవారం నాడు మంత్రి పార్థసారథి బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు తన చాంబర్ పనులు పూర్తికాక పోవడంతో తాత్కాలిక చాంబర్‌లో విధులు నిర్వహించారు. తాజాగా చాంబర్ పనులు పూర్తవ్వడంతో ఇవాళ కొత్త చాంబర్‌లోకి మారారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వం పరిపాలనలో చేసిన తప్పులను ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు చక్కదిద్దుతున్నారని తెలిపారు. జగన్ ప్రభుత్వ హయంలో ఐ అండ్ పిఆర్ శాఖ, అడ్వర్టయిజ్‌మెంట్ విషయంలో అవలంబించిన విధానాన్ని మంత్రి తప్పుపట్టారు. గత ప్రభుత్వ హయంలో 200 రూపాయలు ఓ పత్రిక కొనుగోలు చేయాలని ఇచ్చారని.. దానిపై విచారణ జరుగుతోందన్నారు. అది కూడా ఫలానా పత్రిక కొనాలని అనధికారికంగా నిర్దేశిరచారనే సమాచారం ఉందన్నారు. అందుకే ముందుగా 200 రూపాయలు ఇచ్చే జీవోను రద్దు చేశామని వెల్లడిరచారు. కొన్ని పత్రికలకు అర్హత లేకపోయినా కోట్ల రూపాయలు ప్రకటనలు ఇచ్చారని, ఇంకొన్ని పత్రికలు న్యూట్రల్‌గా ఉన్నా యాడ్స్ ఇచ్చి పేమెంట్ చేయలేదని, చివరకు వారే వెనెక్కి తగ్గేలా నీచమయిన పద్ధతిని అవలంబించారని మంత్రి కొలుసు మండిపడ్డారు. తనకు మంత్రిగా అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు, లోకేష్‌కు, డిప్యూటీ సీఎం పవన కళ్యాణ్, ప్రధాని మోదీకి మంత్రి కొలుసు పార్ధ సారధి ధన్యవాదాలు తెలిపారు. అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం 100 రోజుల పాలనలో ముఖ్యమంత్రి గత ప్రభుత్వం నుంచి వచ్చిన పరిస్థితులు చక్కదిద్దాడానికి కృషి చేస్తున్నారన్నారు. రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో దించేసి, ఆదాయ వనరులు వచ్చే అవకాశాన్ని, అభివృద్ధి చేయకుండా చేశారని ఆరోపించారు. యువతి, యువకులకు ఉపాధి అవకాశాలు లేకుండా చేశారని, ఈ పరిస్థితుల్లో సీఎం చంద్రబాబు రాష్ట్రాన్ని పట్టాలు ఎక్కించే ప్రయత్నం చేస్తున్నారని, మరోవైపు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నిలబెట్టుకునే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. పెన్షన్ ను రూ. 4 వేలకు పెంచడం, మూడు నెలల బకాయిలను కలిపి రూ.7 వేలు ఇచ్చామని ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్ధ సారధి గుర్తు చేశారు. మంచి నాయకత్వం రాష్ట్రానికి ఉంటే ప్రభుత్వ ఉద్యోగులు మంచి ఫలితాలు తేగలరని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఒకే రోజున 65 లక్షల మందికి పెన్షన్‌ను ప్రభుత్వోద్యోగులకు పంపిణీ చేశారని, గతంలో బకాయిలు ఉన్నాయి కదా ఈ ప్రభుత్వానికి భాధ్యత లేదని భావించ లేదన్నారు. రైతులు ఇబ్బందులు పడోద్దని భావించామని, అందుకే గత ప్రభుత్వం ఇవ్వాల్సిన రూ.1600 కోట్లు రైతులకు బకాయిలు ఇచ్చామని తెలిపారు.






## సాయం చేయడంలోనే సంతోషం: ఎల్లగోని

### అఖిలపక్షం ఆధ్వర్యంలో పేద మహిళలకు చీరల పంపిణీ

**బోడుప్పల్ అక్టోబర్ 11 (నిఘా న్యూస్)** బతుకమ్మ, దసరా సందర్భంగా, అఖిల పక్షం కమిటీ అధ్యక్షుడు ఎల్లగోని బాల్ రాజు గౌడ్ ఆధ్వర్యంలో బొడుప్పల్ లో పేద మహిళలకు చీరలను అందజేశారు. ఈ కార్యక్రమానికి డిప్యూటీ మేయర్ స్రవంతి గౌడ్, బోడుప్పల్ కాంగ్రెస్ అధ్యక్షులు పోగుల నరసింహ రెడ్డి, బీ ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు మంద సంజీవ రెడ్డి, బీజేపీ పార్టీ అధ్యక్షుడు గోనె శ్రీనివాస్, ఎల్లగొని శ్రీహరి గౌడ్ తదితరులు హాజరై మహిళలకు చీరలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బోడుప్పల్ మున్సిపాలిటీలో అసలైన ప్రతిపక్షంగా ప్రజా సమస్యలను ప్రస్తావిస్తూ, పేదల పక్షాన పోరాటం చేస్తున్న అఖిలపక్ష నేతలను వారు అభినందించారు. కార్యక్రమానికి హాజరైన నేతలను పలువురు ప్రముఖులను ఈ సందర్భంగా బాలరాజ్ గౌడ్ శాలువాలతో సన్మానించారు. సమావేశంలో అఖిల పక్షం కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఏనుగు లక్ష్మయ్య, కోశాధికారి బద్దుల సత్యనారాయణ, ముఖ్య సలహాదారులు రాపోలు నారాయణ, సలహాదారులు సాయిని అమృతం, లింగంపల్లి వెంకటేష్ గౌడ్, వర్కింగ్ కమిటీ సభ్యులు రాపోలు రామస్వామి తలారి కృష్ణ యాదవ్ మైసగల్ల రాజు ఉపాధ్యక్షులు చంటి కిషన్, సంయుక్త కార్యదర్శులు రాపోలు రమేష్, డొంకని మధు గౌడ్, రామగల్ల ఆగమయ్య, రాపోలు రాము, కమిటీ సభ్యులు గిరి తదితరులు పాల్గొన్నారు.

## పద్ధతి పాడూ లేని మూసి ప్రక్షాళన

**మొదటి పేజీ తరువాయి...**

ఇళ్లు కూల్చివేస్తామని రాష్ట్ర ప్రభుత్వం చెప్పడం సరైన పద్ధతి కాదన్నారు. సీఎం దుందుడుకుగా వ్యవహరిస్తానంటే కుదరదని కేంద మంత్రి హెచ్చరించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కూడా ఇలాగే ప్రజలపై బెదిరింపులకు పాల్పడిరదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. హైడ్రాకు గవర్నర్ చట్టబద్ధత కల్పించడం సాధారణ ప్రక్రియ అని, బాధితులు ఎవరూ భయపడొద్దని చెప్పారు. మూసీ బాధితుల కోసం బీజేపీ పోరాటం చేస్తోందని ఆయన మరోసారి చెప్పుకొచ్చారు. ప్రజలు బలహీనులు కాదని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. హైడ్రా అంటే భూతం కాదని, గతంలోనూ అక్రమ నిర్మాణాలను ప్రభుత్వం కూల్చేదని ఆయన చెప్పారు. అయితే ప్రస్తుతం దాని పేరును మార్చారని, అదే హైడ్రా అని చెప్పారు. హైడ్రా ముందుగా మూసీ నదిలో ఉన్న బస్ డిపో, మెట్రో పిల్లర్స్‌ను కూల్చాలని కేంద్ర మంత్రి డిమాండ్ చేశారు. వాటిని కూల్చకుండా ముందుగా పేదవారి ఇళ్లు ఎలా పడకొడతారంటూ ఆయన ప్రశ్నించారు. ప్రజా సమస్యలపై క్షేత్రస్థాయిలోకి వెళ్లి అభిప్రాయాలు తెలుసుకునేందుకు సీఎం రేవంత్ రెడ్డి రావాలని డిమాండ్ చేశారు. మూసీలో కలిసే మురుగునీరు ఏం చేస్తారో ముందు సమాధానం చెప్పాలని సీఎంను డిమాండ్ చేశారు. నగరంలోని అన్ని ప్రాంతాల మురుగు నీరు వచ్చి మూసీలోనే కలుస్తోందని తెలిపారు. దీనిపై సీఎం ముందుగా వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ నేతలు తనను సంప్రదించారని వస్తున్న వార్తలను కిషన్ రెడ్డి ఖండిరచారు. తనను ఇప్పటివరకూ ఎవరూ సంప్రదించలేదని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. కాంగ్రెస్ హయాంలోనే మూసీ పరివాహక ప్రాంతాల్లో నిర్మాణాలు వెలిశాయని 40ఏళ్లుగా అక్కడ నివాసం ఉంటున్న వాళ్లకు రాష్ట్ర ప్రభుత్వమే అన్ని వసతులు కల్పించాలని కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లో మీడియా ప్రతినిధులతో కిషన్ రెడ్డి ఇష్టాగోష్టిగా మాట్లాడారు. మూసీ పరివాహక ప్రాంతాల్లో ధనవంతులు ఎవరూ లేరు. పేద ప్రజల ఇళ్లను కూల్చేముందు వాళ్లతో చర్చించిన తర్వాతే ముందుకు వెళ్లాలి. డ్రైనేజీ వ్యవస్థ అంతా మూసీలోనే కలుస్తోంది.. దానికి ప్రత్యామ్నాయం లేకుండా మూసీ సుందరీకరణ ఎలా సాధ్యమవుతుంది? రూ.లక్షన్నర కోట్లతో సుందరీకరణ చేస్తామంటున్న ప్రభుత్వం, ఆ నిధులను ఎక్కడి నుంచి సమీకరిస్తుంది. కూల్చివేతల విషయంలో హైడ్రా తొందరపాటు నిర్ణయాలు తీసుకోవడం తగదు. సామాన్యుల ఇళ్లను కూల్చివేస్తే బ్యాంకు రుణాలు ఎవరు చెల్లిస్తారని కిషన్ రెడ్డి ప్రశ్నించారు. ఈ సందర్భంగా జమ్మూకాశ్మీర్ ఎన్నికలపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పందించారు. ఆ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో 98శాతం హిందువుల ఓట్లు తమకే వచ్చాయని కిషన్ రెడ్డి చెప్పారు. కశ్మీరీ పండిట్లు మొత్తం తమకే ఓట్లు వేశారని చెప్పారు. ఆర్టికల్ 370రద్దు ఓ చరిత్ర అని, దాన్ని తిరిగి తీసికొని వచ్చే అవకాశమే లేదన్నారు. చిన్న ఘటనకూడా చోటు చేసుకోకుండా 60 శాతం ఓటింగ్ జరిగిందని ఆయన చెప్పారు. ఫేక్ నోట్లు నియంత్రించామని, టెర్రరిజాన్ని అరికట్టగలిగామని కిషన్ రెడ్డి చెప్పుకొచ్చారు. ఐఎస్ఐపై కఠిన చర్యల కారణంగానే ఇదంతా జరిగిందని కేంద్ర మంత్రి చెప్పారు. జారండ్‌లో జరిగే ఎన్నికల్లోనూ తామే గెలవబోతున్నట్లు ఆశాభావం వ్యక్తం చేశారు. పాకిస్థాన్‌ను ప్రపంచ దేశాల ముందు దోషిగా నిలబెట్టామని, చైనా ఆహారం, ఆయుధాలు పాకిస్థాన్‌కు ఇస్తోందని మండిపడ్డారు. కాశ్మీర్‌లో పాక్ ఆటలు ఇకపై సాగనివ్వమని కిషన్ రెడ్డి హెచ్చరించారు. ఆర్టికల్ 370 విషయంలో పునరాలోచన లేదని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తేల్చి చెప్పారు. పదేళ్ల భాజపా పాలనలో భారతదేశం అంతర్జాతీయంగా బలపడుతోందన్నారు.

## కలియుగ వైకుంఠాన్ని తలపిస్తున్న తిరుమల

**మొదటి పేజీ తరువాయి...**

ఆర్చిల వద్ద భక్తులు మైమరచేలా విద్యుత్ వెలుగులను శోభాయమానంగా అలంకరించారు. తిరుమలలోని ఇతర ఆలయాలు, ఆట స్థలాలను, చెట్లను కూడా ప్రత్యేక విద్యుత్ కాంతులతో సినిమా సెట్టింగ్ లను అలంకరణలు చేశారు. పురాణాలు, ఇతిహాసాల్లోని దేవతల రూపాలతో తిరుమల కొండ మొత్తం విద్యుత్ బోర్డులు ఏర్పాటు చేయడంతో భక్తులకు వైకుంఠంలో ఉన్న అనుభూతి కలుగుతోంది. శ్రీవారి బ్రహ్మోత్సవాల సందర్భంగా తిరుమలను కలియుగ వైకుంఠంగా అనుభూతి కలిగించేలా విద్యుత్ అలంకరణలకు టీటీడీ రూ.2.20కోట్లు మంజూరు చేసింది. శ్రీవారి ఆలయ ప్రాంగణం, కళ్యాణ వేదిక, కూడళ్ల వద్ద టీటీడీ 14 భారీ ఎలక్ట్రికల్ బోర్డులు, 30 చిన్న ఎలక్ట్రికల్ బోర్డులను ఏర్పాటు చేసింది. లక్ష్మీ వేంకటేశ్వర, సీతా రాములు, శ్రీరామ పట్టాభిషేకం, మహా విష్ణు, విశ్వరూపం, దశావతార రూపాలను భారీ ఎలక్ట్రికల్ బోర్డులతో ఏర్పాటు చేశారు. అష్ట లక్ష్ములు, తుంబూరుడు, అన్నమాచార్యుడి వంటి ఇతర రూపాలతో మరో 30 ఎలక్ట్రికల్ బోర్డులను ఏర్పాటు చేశారు. భక్తులకు విస్మయం కలిగేలా విద్యుత్ కాంతుల అలంకరణకు 100 మందికి పైగా టీటీడీ విద్యుత్ శాఖ సిబ్బంది నెలరోజులకు పైగా తీవ్రంగా శ్రమించారు. విద్యుత్ అలంకరణలపై టీటీడీ ఈఓ జె.శ్యామలరావు మాట్లాడుతూ శ్రీవారిని అత్యంత భక్తి శ్రద్ధలతో పూజించే భక్తులను బ్రహ్మోత్సవాల్లో ఆకట్టుకునేలా ఆధ్యాత్మిక శోభ ఉట్టిపడేలా విద్యుత్ అలంకరణలను ఏర్పాటు చేసేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నామని తెలియజేశారు.

## హమ్మయ్య.. విమానం సేఫ్ ల్యాండ్

**మొదటి పేజీ తరువాయి...**

భారీగా ఉండటంతో సేఫ్ ల్యాండింగ్ వెంటనే సాధ్యం కాకపోవడంతో తిరుచ్చికి సమీపంలో దాదాపుగా 2.30 గంటలు ఆకాశంలోనే చక్కర్లు కొట్టింది. విమానంలోని ఇంధనాన్ని తగ్గించారు. ఈ లోపు గ్రౌండ్ సిబ్బంది ఎమర్జెన్సీ ల్యాండింగ్‌కి సిద్ధమయ్యారు. ఎయిర్ పోర్టులో పెద్ద సంఖ్య పారామెడిక్ సిబ్బంది, 20 ఫైర్ ఇంజన్లు, 20 అంబులెన్సులు రెడీ చేశారు. ఎలాంటి ప్రమాదం లేకుండా పైలట్లు విమానాన్ని సురక్షితంగా ల్యాండ్ చేశారు.

## లెబనాన్ శాంతి పరిరక్షణ దళంపై దాడులు

**న్యూఢిల్లీ అక్టోబర్11(నిఘా న్యూస్)** బీరుట్‌లోని ఐరాస శాంతి పరిరక్షణ దళాలు ఉన్న చోట ఇజ్రాయెల్ వైమానిక దాడులు చేస్తుండటంతో అక్కడ నెలకొన్న తాజా పరిస్థితులపై భారత్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఐరాస శాంతి పరిరక్షణ దళాల్లో మన సైనికులు పనిచేస్తున్న వేళ ఈ వ్యవహారంపై భారత్ స్పందించింది. ఈ వివాదం ప్రాంతీయ యుద్ధంగా మారకుండా చూడటం ఎంతో ముఖ్యమని అభిప్రాయపడిరది. అయితే, తాజా ఉద్రిక్తతల వేళ ఇజ్రాయెల్, ఇరాన్‌తోపాటు ఇతర పశ్చిమాసియా దేశాల్లో ఉన్న భారతీయులను తరలించే ప్రక్రియను ప్రస్తుతం చేపట్టడం లేదని భారత విదేశాంగశాఖ తెలిపింది. దక్షిణ లెబనాన్‌లోని ఐరాస శాంతి పరిరక్షణ కార్యాలయంపై దాడులు జరగడం ఆందో ళనకరమని భారత విదేశాంగశాఖ అభిప్రాయపడిరది. లెబనాన్ సరిహద్దు లో భద్రతా పరిస్థితులు క్షీణించడంపై ఆందోళనకరం. పరిస్థితులను ఎప్పటికప్పుడు నిశితంగా పరిశీలిస్తున్నాం. ఐరాస ప్రాంగణాలను అందరూ గౌరవించాలి. ఐరాస శాంతి పరిరక్షకులు, ఆ సంస్థ నిర్ణయాలను గౌరవించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని భారత విదేశాంగ శాఖ ఓ ప్రకటన విడుదల చేసింది.



నారాయణపేట జిల్లా ఊట్కూర్ మండల కేంద్రంలోని శుక్రవారం పెద్దపోర్ల కొల్లూర్ మల్లేపల్లి చిన్న పోర్ల ఎడివెల్లి లో దంచి కొట్టిన వర్షంతో పత్తి రైతులు పరేషాన్.

*-నారాయణపేట, అక్టోబర్ 11 (నిఘా న్యూస్):*

## చినుకు పడితే చిత్తడే..!



**సింగరేణి, అక్టోబర్ 11 (నిఘా న్యూస్):** సింగరేణి మండలం పేరుపల్లి గ్రామం పాత కెసిఆర్ కాలనీ వాసులు దుర్భర జీవితం అనుభవిస్తున్నారు. భారీ వర్షాలు కురిస్తే ఇళ్లలోకి నీరు చేరి నానా అవస్థలు పడుతున్నారు. కొద్దీ పాటి వర్షం పడిన రోడ్లు అన్నీ బురద మయం అయి నడిచే వీలు కూడా లేకుండా పోతుంది ప్రజాప్రతినిధులు నాయకులు కేవలం కాలనీ వాసులకి పరామర్శలు పలకరింపులు తప్ప పని చేసింది ఏమి లేదని కాలనీ వాసులు వాపోతున్నారు. ఇప్పటి కైనా పాత కెసిఆర్ కాలనీ నీ దృష్టిలో పెట్టు కొని ప్రస్తుత పరిస్కారం గా మట్టి తొలకాలు అయినా చేపించగలరని గ్రామస్తులు వేడుకున్నారు.

## దవల వెంకటేష్ కు డాక్టరేట్




**శ్రీకాకుళం, అక్టోబరు 11 (నిఘా న్యూస్):** శ్రీకాకుళం జిల్లా టెక్కలి మండలం పోలవరం గ్రామానికి చెందిన ధవళ వెంకటేష్ కి చెన్నైలో జరిగిన ఒక కార్యక్రమంలో గ్లోబల్ ఎచీవర్స్ కౌన్సిల్ అవార్డు కార్యక్రమంలో సౌత్ వెస్టర్న్ అమెరికన్ యూనివర్సిటీ వారు సోషల్ వర్క్ లో భాగంగా గౌరవ డాక్టరేట్ పట్టాను ప్రధానం చేశారు. ఈ నేపథ్యంలో అనేక సేవా కార్యక్రమాలు చేయడం పట్ల అవార్డుకు ఎంపిక చేశారు. దవల చేసిన సేవా కార్యక్రమాలను గుర్తించి. డాక్టరేట్ ప్రధానం చేయడం సంతోషంగా ఉందని రానున్న రోజుల్లో మరింతగా సేవా కార్యక్రమాలు చేస్తానని వెంకటేష్ పేర్కొన్నారు.

## సిరిసిల్లలో అంతర్జాతీయ బాలిక దినోత్సవం



**సిరిసిల్ల, అక్టోబర్ 11 (నిఘా న్యూస్):** సిరిసిల్ల పట్టణంలో కలెక్టర్ అండ్ జిల్లా మేజిస్ట్రేట్ సందీప్ కుమార్ ఝా ఆదేశాలతో అంతర్జాతీయ బాలిక దినోత్సవం నిర్వహించారు. మహిళల ఆత్మగౌరవం కాపాడడం కోసం పోరాటం చేసిన ఎలానార్ రూజ్‌వెల్ట్ పుట్టిన రోజైన అక్టోబరు 11ను అంతర్జాతీయ బాలికా దినోత్సవంగా ఐక్యరాజ్య సమితి గుర్తించింది. ప్రపంచ వ్యాప్తంగా బాలికలు ఎదుర్కొంటున్న లింగ అసమానతలపై, వివక్షతపై అవగాహన పెంచడం ఈ దినోత్సవ ముఖ్య ఉద్దేశ్యం. బాలికలు, యువతులు వారి రంగాలలో ప్రచారం, పరిశోధనలకు సంబంధించి సాధించిన అభివృద్ధిని ప్రతిబింబించేలా ఈ దినోత్సవ వేడుకలు జరిగాయి. కాబట్టి వారందరికి ప్రోత్సాహం కల్పించి ముందుకు తీసుకెళ్లడానికి బాలిక దినోత్సవం ఎంతగానో ఉపయోగపడుతుంది అని జిల్లా మహిళా సాధికారికత కేంద్రం కోఆర్డినేటర్ బోనాల రోజా తెలిపారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజ్యం మహిళా శిశు అభివృద్ధి సంక్షేమ శాఖ ఆదేశాలతో నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ నిర్మలాదేవి పోస్ట్ మా, అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

## పిల్లల చికిత్స కోసం ఫోటో థెరపీ మిషన్ అందజేత




**మొవ్వ, అక్టోబర్ 11 (నిఘా న్యూస్):** మొవ్వ మండలం కూచిపూడి గ్రామంలోని సిలికానాంధ్ర సంజీవని సాయి ఆరోగ్య వైద్యాలయానికి పెనుముత్స గ్రామ వాస్తవ్యులు హాస్పిటల్ సలహామండలి సభ్యులు యార్లగడ్డ సుభాష్ చంద్ర బోస్ - వెంకట అన్నపూర్ణ దంపతులు 60 వేల ఖరీదు గల ఫొటో థెరపిమిషన్ హాస్పిటల్ పాలన అధికారి హనుమకుమార్, మెడికల్ డైరెక్టర్ చిన్నపిల్లల వైద్య నిపుణులు డాక్టర్ పరసురామ్ కి అందజేయడమైనది. ఈ మిషన్ అప్పుడే జన్మించిన పిల్లలుకు కామెర్లు వచ్చిన యెడల ఈ ఫొటో థెరపీ మిషన్ ద్వారా కంట్రోల్ చేయడానికి బాగా ఉపయోగపడే పరికరంను అందజేసిన బోస్, అన్నపూర్ణ దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సలహా మండలి కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వరరావు, సభ్యులు పామర్తి శివకుమార్, పిన్నమనేని గోపాలకృష్ణ, కోనేరు లక్ష్మణ హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# పునరావాస కేంద్రంగా ఆర్టీఐ కమిషన్

### బాలారిష్టాలు మధ్య సమాచార హక్కు చట్టం 2005



**శ్రీకాకుళం, అక్టోబరు 11 (నిఘా న్యూస్):** సమాచార హక్కు చట్టం 2005 అమల్లోకి వచ్చి పందొమ్మిదేళ్లు గడిచినా బాలారిష్టాలు మధ్య కొట్టుమిట్టాడుతోంది. ప్రభుత్వ చిత్తశుద్ధి లోపం, అధికారుల అలసత్వం ఆర్టీఐకు శాపంగా మారింది. రాష్ట్ర విభజన తరువాత ఆర్టీఐ అమలుకు ప్రభుత్వాలు తగిన శ్రద్ధ తీసుకోకపోవడం సహ కమీషనర్లుకు పునరావాస కేంద్రాలుగా కమీషన్ కార్యాలయం మారింది. ప్రభుత్వ కార్యకలాపాల్లో అవినీతి, అక్రమాలు లేని పాలన ఆర్టీఐ ద్వారా సాధ్యం అవుతుందని ఈ చట్టం 2005 లో పార్లమెంటు ఆమోదం ద్వారా అక్టోబరు12,2005న అమల్లోకి వచ్చింది. పాలనలో పారదర్శకత, జవాబుదారీతనం పెరగాలంటే ఆర్టీఐ సక్రమంగా అమలు సాధ్యమని భావించారు. సెక్షన్ 6(1) ప్రకారం దరఖాస్తుదారు కోరిన సమాచారం 30 రోజుల్లో సెక్షన్ 7(1) ప్రకారం సంబంధిత పౌర సమాచార అధికారులు అందించాలి. జీవన స్వేచ్ఛకు, జీవించే హక్కు భంగం కలిగించే సమాచారం అయితే 48 గంటల్లో అందించాలి. దరఖాస్తుదారు కోరిన సమాచారం వేరే కార్యాలయం అయితే సెక్షన్ 6(3) ప్రకారం దరఖాస్తు అందిన 5 రోజుల్లో బదిలీ చేయాలి. కోరిన సమాచారం ఇవ్వకపోయినా, అసంపూర్తిగా అందించిన సంబంధిత ఉన్నత అధికారులకు సెక్షన్ 19(1) ప్రకారం మొదట అప్పీల్ చేయాలి. మొదట అప్పీల్ 45 రోజుల్లో విచారం జరిపి కోరిన సమాచారం ఇప్పించాలి. మొదట అప్పీలు చేసిన ప్రయోజనం లేకుంటే సెక్షన్ 19(3) ప్రకారం రెండవ అప్పీల్ చేయాలి. రెండవ అప్పీల్ నిర్దిష్ట కాల పరిమితి 45 రోజుల్లో సమాచార కమిషన్ పరిష్కరించాలి. రెండవ అప్పీల్, సెక్షన్ 18(1) పిర్యాదులు పరిష్కరించే క్రమంలో సహ కమిషనర్లు సమాచారం ఇప్పించడంతో పాటు సెక్షన్ 20(1),(2) ల ప్రకారం దరఖాస్తు పెట్టిన రోజు నుండి విచారణ తేది వరకూ రోజుకు రూ.250 లేక రూ.25 వేల జరిమానా విధించి, సంబంధిత అధికారులపై క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలి. ఆర్టీఐ ప్రస్తుత పరిస్థితి పౌర సమాచార అధికారి నుండి ఆర్టీఐ కమీషన్ వరకూ చట్టం స్ఫూర్తిని తుంగలోకి తొక్కి కాలయాపన చేస్తున్నారు. జిల్లాలో పదకుండేళ్లు తర్వాత అక్టోబరు 10న కలెక్టరు కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఆర్టీఐ పట్ల అవగాన కల్పించుటకు జిల్లా స్థాయి సమన్వయ కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఆర్టీఐ యాక్ట్ 2005 అమలుకు పటిష్ఠమైన చర్యలు తీసుకోవాలని సమాచార హక్కు చట్టం రక్షణ వేదిక జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు అనపాన షణ్ముఖ రావు,ఉప్పాడ సూర్యనారాయణలు డిమాండ్ చేశారు. నిర్దిష్ట సమయంలో సమాచారం ఇవ్వని పౌర సమాచార అధికారులు,మొదట అప్పీలెట్ అథారిటీపై చట్ట రీత్యా చర్యలు చేపట్టాలని కోరారు. ఆర్టీఐ కమీషన్ కార్యాలయంలో కమీషన్ పని తీరు పరిశీలించి ప్రక్షాళన చేయాలని, తద్వారా పాలనలో పారదర్శకత, జవాబుదారీతనం పెరిగి అవినీతి, అక్రమాలు లేని పాలన ప్రజలకు అందుతుందని ఆర్టీఐ ఉద్యమ కార్యకర్తలు అభిప్రాయపడుతున్నారు.

# మహిషాసుర మర్దిని అవతారంలో శ్రీమూల స్థానమ్మ



**చంద్రగిరి, అక్టోబర్ 11 (నిఘా న్యూస్):** పాకాల మండలంలో నవరాత్రి ఉత్సవాలలో భాగంగా నేంద్రగుంట శ్రీమూలస్థానమ్మ ఆలయంలో తొమ్మిదవ రోజు మహిషాసుర మర్ధిని దేవీ అవతారం,పూజ నైవేద్య కార్యక్రమాలు శ్రీమూల స్థానమ్మ దేవి చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. రిటైర్డ్ తాసిల్దార్ సుధాకరయ్య దంపతులు మధ్యాహ్నం భక్తులకు అన్న ప్రసాద వితరణ చేసారు. ఈ సందర్భంగా శ్రీమూలస్థానమ్మ దేవి ఆలయ పూజారి రమేష్ నాయుడు మాట్లాడుతూ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అక్టోబర్ మూడవ తేదీ గురువారం నుండి 12వ తేదీ శనివారం వరకు నేంద్రగుంట శ్రీమూలాస్థానమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించబడతాయని పేర్కొన్నారు. నవరాత్రి ఉత్సవాలలో భాగంగా నేంద్రగుంట శ్రీమూలస్థానమ్మ ఆలయంలో తొమ్మిదవ రోజు మహిషాసురమర్ధిని దేవీ పూజ నిర్వహించామని అన్నారు. శనివారం ఆఖరి రోజు రాజరాజేశ్వరీ దేవి పూజ చేసి,సాయంత్రం అమ్మవారిని ఊరేగింపు కార్యక్రమం నిర్వహిస్తామని తెలియజేశారు. భక్తులు కోరె కోరికలు తీర్చి కొంగు బంగారంగా అమ్మవారు ఇక్కడ ప్రసిద్ధి చెందిందని పేర్కొన్నారు. అలాగే అమ్మవారికి అభిషేకం చేసి,నైవేద్యం సమర్పించి భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో బాల నాగేశ్వర్ నాయుడు,బోయపాటి నాగరాజు నాయుడు,వాణి ప్రసాద్,మనోహర్ నాయుడు,ధనంజయ నాయుడు, ఉమాపతి నాయుడు తదితరులు పాల్గొన్నారు.


# ప్రాణకోటిపై దయ కలిగి ఉండడమే... భగవంతునికి దగ్గరయ్యే మార్గాలు



- అబ్దుల్లా పురంలో ముగిసిన తితిదే ధార్మిక ప్రవచనాలు
- ఇస్కాన్ ధర్మ ప్రచారకులు నిత్య తృప్తదాస్

**నంద్యాల, అక్టోబర్ 11 (నిఘా న్యూస్):** భగవంతునిపై అపారమైన భక్తి, నమ్మకంతో పాటు, సర్వ భూతములపై దయకలిగి ఉండడం భగవంతునికి దగ్గరయ్యే మార్గాలని, ఇస్కాన్ ధర్మ ప్రచారకులు నిత్యతృప్తదాస్ అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా, వెలుగోడు మండలం, అబ్దుల్లా పురం గ్రామంలో వెలసిన శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం నందు గత నాలుగు రోజులుగా జరుగుతున్న ధార్మిక, ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు అత్యంత భక్తిశ్రద్ధలతో ముగిశాయి. మూడు రోజులపాటు శ్రీమద్రామాయణం, మహాభారతం, భగవద్గీతలపై ధార్మిక ప్రవచనాలు, స్థానిక భజన మండలిచే భజన కార్యక్రమాలు, శుక్రవారం కార్యక్రమాలు ముగింపు సందర్భంగా గోపూజ, కుంకుమార్చన కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో తితిదే ధర్మ ప్రచార మండలి సభ్యులు ఉదారు రామలింగేశ్వర రెడ్డి, ఎన్.వెంగళ రెడ్డి, రఘుస్వామి రెడ్డి, ఎ.శివశంకర రెడ్డి, వి.బాలసంజీవ రెడ్డి, రామకృష్ణ, ఎన్.నాగలక్ష్మీ, వి.లింగమ్మ, సుబ్బమ్మ, పి.సరస్వతమ్మ, ఉదారు సుభద్రమ్మ, వెంకటేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

# దుర్గామాత పూజలో పాల్గొన్న డిసిసి ఉపాధ్యక్షులు వాకిటి



**వలిగొండ, అక్టోబర్ 11 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని ఆరూరు గ్రామంలో దుర్గామాత నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మాటూరి మొగులయ్య కుటుంబ సభ్యులు పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గా యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి ఈ పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. వాకిటి అనంతరెడ్డి డీజే సౌండ్ బాక్స్ లకు 20 వేల విరాళం అందజేశారు. కమిటీ సభ్యులు పాల్గొని శాలువాతో సన్మానం చేశారు. అన్నదాన కార్యక్రమం నరేష్ యాదవ్, శ్రీకాంత్ గౌడ్, వెంకటేష్ గౌడ్, ఏర్పాటు చేసినారు. ఈ కార్యక్రమంలో బుర్ర నరసింహ, కసిర బోయిన లింగయ్య, జినకాల దానయ్య ,బండారు నరసింహారెడ్డి జక్కిడి నర్సిరెడ్డి సుక్కా ముత్యాలు కరుణాకర్ తుమ్మల సంతోష్, నరేష్ రెబ్బ సత్తయ్య, అంజయ్య మద్రి ముత్యాలు కొప్పుల బాలరాజు, కే.నరేష్, చిలకమద్రి శ్రీనివాస్ చారి నరేష్, మహేష్ పాల్గొన్నారు.

# ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షురాలిగా మల్లమ్మ




**వలిగొండ, అక్టోబర్ 11 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం తెలంగాణ ఉద్యమకారుల ఫోరం గత ఆరు సంవత్సరాలుగా డాక్టర్ చీమ శ్రీనివాస్ అధ్యక్షతన ఉద్యమకారుల హక్కుల గురించి పోరాడుతున్నది. టి యు ఎఫ్ ఇటీవల సంస్థా గత ఎన్నికలు నిర్వహించింది. ఉమ్మడి నల్లగొండ జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలుగా గంధమల్ల మల్లమ్మకి నియమాక పత్రం అందజేసిన డాక్టర్ చీమ శ్రీనివాస్ కి, రాష్ట్ర కమిటీకి మహిళా విభాగం అధ్యక్షురాలు జ్యోతి రెడ్డి కి వలిగొండ మండలం తెలంగాణ ఉద్యమ మహిళలు ధన్యవాదాలు తెలియజేశారు. తెలంగాణ ఉద్యమం నడిపిన వలిగొండ జేఏసీలో మహిళల తరపునుండి పోరాటంలో ముందు నడిచిన గంధమల్ల మల్లమ్మ కి ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షురాలిగా మహిళల విభాగానికి ఇవ్వడం సముచితం. నాడు రాజకీయంగా కాంగ్రెస్ పార్టీలో ఉన్నప్పటికీ తెలంగాణ రాష్ట్ర సాధన మలిదశ ఉద్యమంలో అగ్ర భాగాన నడిచింది మల్లమ్మ ఉద్యమానికి ఆర్థిక సహాయ సహకారంతో పాటు నిరంతరం ప్రజలను ఉద్యమ కార్యాచరణకు కదిలించే కృషిలో ముందు నడిచింది. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం టియుఎఫ్ జిల్లాల ఎన్నికలకు నోటిఫికేషన్ ఇవ్వగా ఉమ్మడి నల్లగొండ జిల్లాకు మహిళా విభాగానికి అధ్యక్షురాలిగా ఎన్నికైనారు. తెలంగాణ ఉద్యమకారుల పరిరక్షణ ఆకాంక్షలకు అనుగుణంగా ఉద్యమకారులను గుర్తించి ముందుకు తీసుకపోతుందని ఈ సందర్భంగా శీలం ఇందిర, కళమ్మ, పద్మ, అంజమ్మ, శోభ తదితరులు గంధమల్ల మల్లమ్మకి అభినందనలు తెలియజేశారు.

## గౌతమ్ నగర్ లో ఘనంగా దేవి నవరాత్రులు



**మల్కాజిగిరి, అక్టోబర్ 11 (నిఘా న్యూస్):** నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మల్కాజిగిరి సర్కిల్ గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలో అమ్మ వారి ఆలయాల్లో శుక్ర వారం ఘనంగా పూజా కార్యక్రమాలు జరిగాయి. వాని నగర్ విజయ వినాయక దేవాలయం, సంతోష్ నగర్ లోని అంబ భవాని దేవాలయం, గౌతమ్ నగర్ రైల్వే గేట్ సమీపంలోని దుర్గ భవాని, మిర్జాలగూడా లోని రేణుక ఎల్లమ్మ దేవాలయాల్లో జరిగిన పూజా కార్యక్రమాల్లో కార్పొరేటర్ సునీత యాదవ్ పాల్గొని అమ్మ వారికి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు మేకల రాము యాదవ్ పార్టీ క్యాడర్ ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ: ఎమ్మెల్యే






**ఉప్పల్, అక్టోబర్ 11 (నిఘా న్యూస్):** తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ పండుగ అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. సద్దుల బతుకమ్మ పండుగ సందర్భగా ఉప్పల్ డివిజన్ పరిధిలోని సరస్వతి నగర్ లో జరిగిన బతుకమ్మ వేడుకల్లో భాగంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పూలను పూజిస్తూ, ప్రకృతిని ఆరాధించే గొప్ప పండుగ మన బతుకమ్మ. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు నిలువెత్తు నిదర్శనం అని ఆయన అన్నారు. పూలను పూజించి, ప్రకృతిని ఆరాధించి, పసుపు ముద్దను చేసి, నిండు మనస్సుతో గౌరమ్మను కొలిచే నిండైన వేడుక మన బతుకమ్మ పండుగ సందర్భంగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మహిళ సోదరీమణులకు శుభాకాంక్షలు తెలిపారు.

## అన్నపూర్ణ సంస్థ ఆధ్వర్యంలో 110వ రోజు అన్నదానం




**వేములవాడ, అక్టోబర్ 11 (నిఘా న్యూస్):** దక్షణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి ఆలయ ఆవరణలో నిత్యం నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా 110వ రోజు రాచమల్ల అర్హాన్ పటేల్ జన్మదినాన్ని పురస్కరించుకుని అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. దాతల సహాయంతో శాశ్వత దాతలు నాగుబోతు రవీందర్ జ్యోతి దంపతులు,వారి సంవత్సర దాతలు తోట లక్ష్మి, పబ్బ విశాల పూర్ణిమ పవన్ దంపతులు, కొండ కనుకయ్య కళావతి దంపతులు, మల్కపురం ప్రశాంత్ మమత దంపతులు, గంగపురం భరద్వాజ్, కూరగాయల మౌర్య, సహకారాలతో శుక్రవారం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ పార్కింగ్ స్థలంలో 70 మందికి అన్నదానం నిర్వహించడం జరిగిందని ట్రస్ట్ సభ్యులు తోట రాజేష్ అన్నారు. సేవా కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు ఎద్దండి రాజు, తోట రాజేష్, తోట శ్రీకాంత్, గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి సభ్యత్వ నమోదు ఇన్ చార్జిగా కేశవరం



**మౌలాలి, అక్టోబర్ 11 (నిఘా న్యూస్):** భారతీయ జనతా పార్టీ మీర్ పేట్ ఎస్ బి కాలనీ 4వ డివిజన్ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి మల్లాపూర్ కు చెందిన మాజీ కౌన్సిలర్, బిజెపి నాయకులు కేశవరం ఆంజనేయులు ఇన్ చార్జిగా పార్టీ నియమించింది. కేశవరం ఆంజనేయులు మాట్లాడుతూ 4వ డివిజన్ లో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం విజయవంతం కావడానికి అవసరమైన కార్యక్రమాలు చేపడతానన్నారు. పార్టీ ఆదేశాల మేరకు డివిజన్ లో బూత్ ల వారిగా సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపడతామన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు చూసి ప్రజలు స్వచ్ఛందంగా బిజెపి సభ్యత్వం తీసుకుంటారని తెలిపారు. దేశంలో అతిపెద్ద పార్టీగా అవతరించిన బిజెపి పార్టీ అని సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా డోర్ టు డోర్ క్యాంపెనింగ్ నిర్వహించి ప్రతి ఒక్కరి ఇంటికి వెళ్లి సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. పార్టీ నాయకులు కార్యకర్తలు పార్టీ సభ్యత్వ నమోదుకు సంపూర్ణ మద్దతు ప్రకటించి విజయవంతం చేయాలని కేశవరం ఆంజనేయులు విజ్ఞప్తి చేశారు.

## తుక్కుగూడలో బతుకమ్మ వేడుకలు



**పహాడీషరీఫ్, అక్టోబర్ 11 (నిఘా న్యూస్):** బతుకమ్మ తెలంగాణ సాంప్రదాయానికి ప్రతీక అని చైర్ పర్సన్ హేమలత గౌడ్ అన్నారు. తుక్కు గూడ మున్సిపాలిటీ పరిధిలోని తుక్కుగూడ గ్రామంలో సద్దుల బతుకమ్మ వేడుకలలో గురువారం రాత్రి చైర్ పర్సన్ బరిగెల హేమలత గౌడ్ పాల్గొన్నారు. మహిళలతో కలిసి బతుకమ్మ ఆడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ సాంప్రదాయానికి ప్రతీక అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు జాపాల భావన సుధాకర్ రాజమోని రాజు, గ్రామ ఆడపడుచులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## దుర్గామాతకు పూజలో మాజీ ఎంపీపీ చిట్టిడి



**వలిగొండ, అక్టోబర్ 11 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం ఆరూరు గ్రామంలో శుక్రవారం శ్రీ దుర్గాదేవి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మాజీ ఎంపీపీ చిట్టిడి జనార్దన్ రెడ్డి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వలిగొండ మండల్ ఓబీసీ సెల్ అధ్యక్షులు చిలకమర్రి కనకాచారి మాజీ సర్పంచ్ దానయ్య, మాజీ ఎంపీటీసీ బైకాని ముత్యాలు, సింగిల్ విండో డైరెక్టర్ ఆవుల స్వామి, జిల్లా కాంగ్రెస్ నాయకులు బండి రవికుమార్, ఆరూర్ గ్రామ గౌడ సంఘం అధ్యక్షులు కళ్లెం బాల శంకర్, అరూరు గ్రామ మత్స్య కార్మిక సంఘం అధ్యక్షులు నిమ్మల రవికుమార్, కేదారి శ్రీనివాస్, వెలిమినేటి సంతోష్, జాడ నవీన్ చిలకమర్రి బ్రహ్మచారి, అందే వెంకటేశం, శ్రీ దుర్గా దేవి ఉత్సవ కమిటీ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## దమ్మాయిగూడలో బతుకమ్మ సంబరాలు



**దమ్మాయిగూడ, అక్టోబర్ 11 (నిఘా న్యూస్):** దమ్మాయిగూడ శ్రీ సాయి హరి హర ప్రశాంతి బోరేద ఎంక్లేవ్ అధ్యక్ష కార్యదర్శులు వేణుమాధవ్, ఎన్ఎస్ఎన్ మూర్తి ఇలా ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు గురువారం రాత్రి ఘనంగా నిర్వహించారు. కాలనీలో బతుకమ్మ సంబరాలు సాంప్రదాయ బద్దంగా కాలనీ మహిళలందరూ కలిసిమెలిసి ఎంగిలిపూల బతుకమ్మ ఆటలాడి కాలనీలో ఏర్పాటు చేసిన కొలనులో నిమజ్జనం చేశారు.

## లష్కర్ గూడలో బతుకమ్మ వేడుకలు



**అబ్దుల్లాపూర్ మెట్, అక్టోబర్ 11 (నిఘా న్యూస్):** అబ్దుల్లాపూర్ మెట్ మండల పరిధిలోని లష్కర్ గూడ గ్రామంలో గత 15 సంవత్సరాలుగా సీక సాయి కుమార్ గౌడ్ మాజీ ఎంపీటీసీ ఆధ్వర్యంలో తెలంగాణ ఆచార, సాంప్రదాయాలకు ప్రతీక, ఆడబిడ్డల ఆత్మగౌరవాన్ని చాటే పూల పండగ బతుకమ్మ సంబరాలను గురువారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సిద్దగోని సదానంద్ గౌడ్, మాజీ వార్డ్ సభ్యులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఆన్ లైన్ గేమింంగ్ అపోహలను పరిష్కరించిన ఈజీఎఫ్

**హైదరాబాద్, అక్టోబర్ 11 (నిఘా న్యూస్):** భారత దేశపు అగ్రగామి నైపుణ్య-గేమింగ్ పరిశ్రమ సంస్థ అయిన ఇ-గేమింగ్ ఫెడరేషన్(ఈజీఎఫ్) ఇటీవల ఒక రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించినట్లు ఈజీఎఫ్ సీఈఓ అనురాగ్ సక్సేనా శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అయన మాట్లాడుతూ ఆన్ లైన్ గేమింగ్ పరిశ్రమ విషయంలో ఉన్న సవాళ్లు, చట్టపరమైన, నైతిక సందిగ్ధతలు, ముఖ్యంగా ఆన్ లైన్ నైపుణ్య ఆధారిత ఆటలు తరచుగా జూదం అనుకుని గందరగోళానికి గురయ్యే అపోహలను పరిష్కరించినట్లు చెప్పారు. దేశంలో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న పరిశ్రమల్లో ఒకటైన ఆన్‌లైన్ గేమింగ్ వచ్చే ఐదేళ్లలో 3.1 బిలియన్ డాలర్ల నుంచి 8.92 బిలియన్ డాలర్లకు పెరుగుతుందని అంచనా వేశారు. గ్రాంట్ థార్న్‌టన్ భారత్, ఇ-గేమింగ్ ఫెడరేషన్ తాజా నివేదిక ప్రకారం, భారతీయ గేమింగ్ పరిశ్రమ 2018 నుంచి 2023 వరకు శ్రామిక శక్తి పెరుగుదలలో 20 రెట్లు పెరిగిందన్నారు. సమాచార లోపం కారణంగా ఆన్‌లైన్ స్కిల్ గేమింగ్, జూదం మధ్య గందరగోళం నెలకొందన్నారు.

# నీటి తొట్టిలను ఏర్పాటు చేసి నీటిని నింపడం మరిచారు

### గోల్నాకలో జిహెచ్ఎంసి అధికారుల నిర్వాకం



**అంబర్ పేట, అక్టోబర్ 11 (నిఘా న్యూస్):** బతుకమ్మ వేడుకల సందర్భంగా అంబర్ పేట నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల్లో బతుకమ్మలను నిమజ్జనం చేయడానికి తాత్కాలిక నీటి తొట్టిలను ఏర్పాటు చేసిన అధికారులు అందులో నీటిని నింపడాన్ని మర్చిపోయారు. జిహెచ్ఎంసి అంబర్ పేట సర్కిల్ ఆధ్వర్యంలో ఆడపడుచులు బతుకమ్మలను నిమజ్జనం చేయడానికి వీలుగా పలు ప్రాంతాల్లో ఇసుక సంచులతో, ప్లాస్టిక్ కవర్ తో తాత్కాలిక నీటితోటి లను ఏర్పాటు చేయడం జరిగింది. అయితే ఈ నీటి తొట్టిలలో జలమండలి వారు నీటిని నింపి అందులో బతుకమ్మలను నిమజ్జనం చేయడానికి ఏర్పాట్లు చేయాల్సి ఉంది. అయితే గురువారం రాత్రి వరకు కూడా జలమండలి అధికారులు కొన్ని నీటి తొట్టిలలో నీటిని నింపలేదు. దీంతో బతుకమ్మ ఆడిన మహిళలు బతుకమ్మలను నిమజ్జనం చేయడానికి వీలు లేకుండా పోయింది. ఈ పరిస్థితుల్లో తమ ఇండ్లలోని నీటి బకెట్లలో బతుకమ్మలను నిమజ్జనం చేయాల్సి వచ్చిందని పలువురు మహిళలు తెలిపారు. రెండు రోజుల ముందుగా బస్తీలలో నీటి తొట్టిలను ఏర్పాటు చేసిన జిహెచ్ఎంసి సిబ్బంది వాటిల్లో నీటిని నింపాలని విషయాన్ని విస్మరించారని వారు ఆరోపిస్తున్నారు. ప్రధానంగా గోల్నాక తులసి రామ్ నగర్ (లంక)లో ఏర్పాటుచేసిన నీటి తొట్టిలలో నీరు లేక పక్కనే ఉన్న మూసీలో బతుకమ్మలను నిమజ్జనం చేశామని మహిళలు తెలిపారు. కొన్ని చోట్ల అయితే తొట్టిల కోసం ఇసుక సంచులను పేర్చిన జిహెచ్ఎంసి సిబ్బంది ప్లాస్టిక్ కవర్లను వేయడం మరిచారని వారు గుర్తు చేశారు.

# నేడు అంబర్ పేట లో దసరా సమ్మేళనం



**అంబర్ పేట, అక్టోబర్ 11 (నిఘా న్యూస్):** దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఈనెల 12వ తేదీ శనివారం సాయంత్రం అంబర్ పేట దేవస్థాన సేవాసమితి ఆధ్వర్యంలో స్థానిక మున్సిపల్ గ్రౌండ్ లో దసరా సమ్మేళనాన్ని పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా పది తలల రావణాసురుడిని దహనం చేయనున్నారు. అంతకు ముందు వివిధ రకాల బాణసంచాను పేల్చనున్నారు. ప్రతి ఏడాది దసరా పండుగ రోజు దేవస్థాన సేవా సమితి ఆధ్వర్యంలో ఈ సమ్మేళనాన్ని నిర్వహించడం సాంప్రదాయంగా వస్తుంది. 1978లో మాజీ పిసిసి అధ్యక్షుడు, దేవస్థాన సేవా సమితి మాజీ ప్రధాన కార్యదర్శి వి.హనుమంతరావు మొట్ట మొదటిసారి మున్సిపల్ గ్రౌండ్ లో ఐదు అడుగుల రావణ దహన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం1993లో అప్పటి సేవా సమితి ప్రధాన కార్యదర్శి దుర్గ ప్రసాద్ రెడ్డి, కోశాధికారి చింతల శ్రీనివాస్ ముదిరాజులు 25 అడుగుల రావణాదహనాన్ని, దసరా సమ్మేళనాన్ని ప్రారంభించారు. ఈ సాంప్రదాయం నేటికీ కొనసాగుతూ వస్తోంది. శనివారం జరిగే కార్యక్రమంలో మాజీ ఎంపీపీ హనుమంతరావు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ లతోపాటు పలువురు ప్రముఖులు పాల్గొననున్నారు.

# అమీన్ పూర్ లో వైభవంగా బతుకమ్మ వేడుకలు



### బతుకమ్మ ఆడిన మున్సిపల్ చైర్మన్ పాండురంగారెడ్డి

**అమీన్ పూర్, అక్టోబర్ 11 (నిఘా న్యూస్):** అమీన్ పూర్ మున్సిపాలిటీలో సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి. మున్సిపల్ పరిధిలోని పెద్ద చెరువు వద్ద మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి ఆధ్వర్యంలో సద్దుల బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. మున్సిపల్ పరిధిలోని వివిధ వార్డులకు చెందిన మహిళలు తమ బతుకమ్మలతో భారీ సంఖ్యలో తరలివచ్చి సంబరాల్లో పాల్గొన్నారు. మున్సిపల్ చైర్మన్ పాండురంగారెడ్డి ఇంటి ఆడపడుచులు బతుకమ్మ ఆడి పాడారు. కుటుంబ సభ్యులతో కలిసి స్వయంగా చైర్మన్ పాండురంగారెడ్డి బతుకమ్మ ఆడి అందరిని అలరించారు. ఈ సందర్భంగా చైర్మన్ టిపిఆర్ మాట్లాడుతూ ప్రపంచంలోనే ప్రకృతిని, పూలను పూజించే అతి గొప్ప పండుగ బతుకమ్మ అన్నారు. మహిళలందరికీ సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ బాషెట్టి కృష్ణ, నాయకులు జీవివి గిరి, తుమ్మల రుశ్వంత్ రెడ్డి, తుమ్మల ప్రతాప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పస్రా,వాజేడు పోలీస్ స్టేషన్ లను సందర్శించిన జిల్లాఎస్పీ



**ములుగు, అక్టోబర్ 11 (నిఘా న్యూస్):** వార్షిక తనిఖీల్లో భాగంగా శుక్రవారం జిల్లాలోని పస్రా, వాజేడు మండలాలలోని పోలీస్ స్టేషన్లను జిల్లా ఎస్పి శబరీష్ తనిఖీ చేసారు. స్టేషన్ లోని రికార్డ్స్ ను పరిశీలించి కేసుల నమోదు, వాటి స్థితి గతులను అడిగి తెలుసుకుని పెండింగ్ కేసులను త్వరగా పూర్తి చేయాలని ఎస్ హెచ్ ఓను ఆదేశించారు. అనంతరం స్టేషన్ సిబ్బంది, కిట్ ఆర్టికల్స్, ఆయుధ సామాగ్రిని తనిఖీ చేసారు. ఈ సందర్భంగా ఎస్పీ పోలీస్ సిబ్బందితో మాట్లాడుతూ బాధిత వ్యక్తుల నుంచి ఫిర్యాదును స్వీకరించిన వెంటనే రసీదు అందించాలని, ఎఫ్ఐఆర్ నమోదు నిష్పక్షపాతంగా నిర్వహించాలని, పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివాసి ప్రజలు ఎక్కువ సంఖ్యలో ఉన్నందున వారికి చట్టాల పట్ల అవగాహన కల్పిస్తూ వారికి అండగా ఉండాలని, మావోయిస్టు ప్రభావిత ప్రాంతమైనందున ప్రజల భద్రతనే ధ్యేయంగా పనిచేయాలని తెలియజేశారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో గల నమోదు చేయని, వదిలివేయబడిన వాహనాల వివరాలను అడిగి తెలుసుకోవడంతోపాటు పోలీస్ ఉద్యోగం అనేది భాద్యతతో కూడుకున్నదని, క్రమశిక్షణతో ఉద్యోగం చేయాలే తప్ప విధులలో నిర్లక్ష్యం చేస్తే శాఖపరమైన చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. అనంతరం పోలీస్ స్టేషన్ సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కార దిశగా ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో వెంకటాపురం సీఐ కుమార్, వాజేడు ఎస్సై హరీష్, ఏ ఎస్ఐ. ఇమన్నావల్,పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

### ముగ్గురికి తీవ్ర గాయాలు



**తాడ్వాయి, అక్టోబర్ 11 (నిఘా న్యూస్):** రోడ్డుకు అడ్డంగా పడ్డ చెట్టును ప్రమాదవశాత్తు బైకు ఢీ కొట్టడంతో ఒకరు మృతి చెందగా మరో ముగ్గురికి తీవ్ర గాయాలు అయిన సంఘటన తాడ్వాయి మండలం కాటాపూర్ గ్రామ సమీపంలో బంజారా నాంపల్లి వద్ద గురువారం రాత్రి చోటు చేసుకుంది. స్థానిక ఎస్సై శ్రీకాంత్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం సద్దుల బతుకమ్మ పండుగను పురస్కరించుకొని బతుకమ్మ ఆటపాటలు చూసేందుకు కాటాపూర్ గ్రామానికి మండల కేంద్రంలోని హరిత హోటల్లో పనిచేస్తున్న యాలం భూపతి రావు, సందీప్ , అరవింద్, విజేందర్ రెడ్డి అను నలుగురు మిత్రులు కలిసి ఒకే బైకుపై సాయంత్రం బయలుదేరి వెళ్లారు. గ్రామంలో మహిళలు ఆడుతున్న సద్దుల బతుకమ్మ ఉత్సవాలను తిలకించి తిరిగి రాత్రి రెండు గంటల సమయంలో అదే బైక్ పై నలుగురు తాడ్వాయికి వస్తుండగా మధ్య మార్గంలో బంజారా నాంపల్లి వద్దకు రాగానే రోడ్డుకు అడ్డంగా పడి ఉన్న చెట్టును గమనించలేక బైకు చెట్టును ఢీ కొట్టడంతో యాలం భూపతి (26) అక్కడికక్కడే మృతి చెందగా సందీప్, అరవింద్, విజేందర్ లకు తీవ్ర గాయాలు అయ్యాయి. కొద్దిసేపటి తర్వాత వారికి వారే తేరుకొని ఒకరు 108 వాహనానికి సమాచారం అందించారు.



108 వాహనం సంఘటనా స్థలానికి చేరుకొని తీవ్ర గాయాలైన ముగ్గురిని మండల కేంద్రంలోని ప్రధామిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. వారికి ప్రధమ చికిత్స చేసిన అనంతరం వైద్యుల సూచనల మేరకు మెరుగైన వైద్యం కోసం ములుగు జిల్లా ఆసుపత్రికి తరలించారు. శుక్రవారం ఉదయం ఎస్సై శ్రీకాంత్ రెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. మృతి చెందిన భూపతి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. కుటుంబ సభ్యులు సంఘటన స్థలానికి చేరుకున్న తరువాత. మృతుని సోదరుడు యాలం దయాసాగర్, తండ్రి బాబు రావు,ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని మృతిని డెడ్ బాడీని పోస్టుమార్టం నిమిత్తం ఏటూరునాగారం మార్చురీకి తరలించామని ఎస్సై తెలిపారు. కాగా మృతుని స్వగ్రామం వాజేడు మండలం చెరుకూరు గ్రామం. మృతుడు భూపతి రావు గత నాలుగు సంవత్సరముల నుండి మండల కేంద్రంలోని హరిత హోటల్ లో పనిచేస్తున్నాడు. అతనికి భార్య కవిత, కూతురు ఉన్నారు.

## ఉప్పల్ లో బతుకమ్మ సంబరాలు



**ఉప్పల్, అక్టోబర్ 11 (నిఘా న్యూస్):** ఉప్పల్ డివిజన్ శ్రీరామ కాలనీ సాయిరామ్ కాలనీ లక్ష్మి నారాయణ కాలనీలో వైభవంగా సద్దుల బతుకమ్మ సంబరాలు జరిగాయి. బతుకమ్మ వేడుకల్లో ఉప్పల్ కార్పొరేటర్ రజిత రెడ్డి పాల్గొని బతుకమ్మ ఆడారు. పూలను పూజిస్తూ, ప్రకృతిని ఆరాధించే గొప్ప పండుగ మన బతుకమ్మ. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు నిలువెత్తు నిదర్శనం. ఈ కార్యక్రమంలో సాయిరామ్ కాలనీ శ్రీరామ కాలనీ లక్ష్మీనారాయణ కాలనీ మహిళలు కాలనీ సభ్యులు పాల్గొన్నారు.

## బ్రోస్ టీం ఆధ్వర్యంలో బతుకమ్మ పోటీలు

### గెలుపొందిన మహిళలకు బహుమతులు

**మల్లాపూర్, అక్టోబర్ 11(నిఘా న్యూస్):** మల్లాపూర్ డివిజన్ చండీయా నగర్ బ్రోస్ టీం ఆధ్వర్యంలో గురువారం రాత్రి నిర్వహించిన బతుకమ్మ పోటీ కార్యక్రమానికి గ్రేటర్ కాంగ్రెస్ నాయకులు నెమలి అనిల్ కుమార్ పాల్గొన్నారు. గెలుపొందిన మహిళలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో చండీయనగర్ కాలనీ అధ్యక్షులు గౌడ మల్లయ్య నిర్వహకులు మేకల ప్రవీణ్ కుమార్ , మేకల శివ కుమార్ కాలనీ వాసులు పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ చెర్మన్ కు శుభాకాంక్షల వెల్లువ




**మేడ్చల్, అక్టోబర్ 11 (నిఘా న్యూస్):** మేడ్చల్ అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ చైర్మన్ గా నూతనంగా నియమితులైన మూడుచింతల పల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు, కేశవరం గ్రామ మాజీ సర్పంచ్ బొమ్మలపల్లి నర్సింహ్లు యాదవ్ ని మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో సత్కరించి పూలమాల వేసి హర్థిక శుభాకాంక్షలు తెలియజేసిన మేడ్చల్ మున్సిపాలిటీ 23వ వార్డు కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో పార్టీ కోసం ప్రతి ఒక్కరికీ కాంగ్రెస్ పార్టీ గుర్తించి ప్రతి ఒక్కరినీ కాపాడుకుంటుందని కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ పట్టణ యాదవ సంఘం అధ్యక్షులు నాచారం బాల మల్లేష్ యాదవ్, మేడ్చల్ పట్టణ మాజీ వార్డు మెంబర్ కౌడే నాగేందర్ కురుమ,మేడ్చల్ పట్టణ నాయకులు పెంజర్ల భాస్కర్ యాదవ్,జంగా భాస్కర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## భవానీలకు బిక్ష నిర్వహించిన రామసేన



**గోకవరం, అక్టోబర్ 11 (నిఘా న్యూస్):** శ్రీ కనకదుర్గమ్మ మాలధారణ చేసిన భవానీలకు విశ్వ హిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాస రావు ఆధ్వర్యంలో స్థానిక తంటికొండ రోడ్డులోని సీఎండీ కేఎస్ పీవీ లే అవుట్ వద్ద శుక్రవారం భిక్ష కార్యక్రమం నిర్వహిచారు. గ్రామంలోని కనకదుర్గమ్మ మాల ధారణ చేసిన భవానీ భక్తులు ఈ కార్యక్రమం లో పాల్గొని అన్న ప్రసాదాలు స్వీకరించారు. రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు స్వయంగా భవానీలకు అన్న ప్రసాదాలు వడ్డించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవానీ మాల దీక్షను భక్తులు ఎంతో నియమ నిష్ఠ, భక్తి శ్రద్ధలతో ఆచరిస్తారని, అలా దీక్ష చేపట్టడం ఎన్నో జన్మల పుణ్యమని అన్నారు. స్థానిక దేవి చౌక్ శ్రీ కనకదుర్గమ్మ ఆలయం వద్ద దేవీ నవరాత్రి మహోత్సవాలు ఎంతో ఘనంగా జరుగుతున్నాయని, ప్రతి రోజు జరిగే ఈ వేడుకలలో ప్రతి ఒక్కరు పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు మామిడి అయ్యప్ప, ఇనకోటి బాపన్న దొర, తామర్ల రాంబాబు, వరసాల ప్రసాద్, డాక్టర్ వల్లూరి జగన్నాథ శర్మ, భవానీలు పాల్గొన్నారు.

## మహాలక్ష్మి అమ్మవారికి ధనలక్ష్మి అలంకారం



**ప్రొద్దుటూరు, అక్టోబర్ 11 (నిఘా న్యూస్):** పట్టణంలోని పాత మార్కెట్ లోని మహాలక్ష్మి సమేత చెన్నకేశవస్వామి ఆలయం లో గత తొమ్మిది రోజుల నుండి నిర్వహిస్తున్న దేవీ శరన్నవరాత్రి మహోత్సవాలలో భాగంగా తొమ్మిదవ రోజు శుక్రవారం మహాలక్ష్మి దేవికి సంతాన ధనలక్ష్మి దేవి అలంకరణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం నుంచి ఆలయంలో ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు. మధ్యాహ్నం ఉభయదారులకు, భక్తులకు అన్నప్రసాదం అందజేశారు. సాయంత్రం ధనలక్ష్మి దేవి అలంకరణ నిర్వహించగా, భక్తులు దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.



దసరా పండుగను పురస్కరించుకొని అంబర్ పేట్ మహంకాళి దేవాలయంలో విధులు నిర్వహిస్తున్న పురోహితులు, సిబ్బందికి మాజీ కార్పొరేటర్ పుల్ల నారాయణస్వామి ఆధ్వర్యంలో కొత్త బట్టలను, చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన సేవా సమితి ప్రతినిధులు దుర్గ ప్రసాద్ రెడ్డి, లక్ష్మణ్ గౌడ్, శంకర్ గౌడ్, శ్రీధర్ గౌడ్, కొట్టం అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.
*–అంబర్ పేట్, అక్టోబర్ 11 (నిఘా న్యూస్):*

# ప్రకృతిని పూజించే పండుగ బతుకమ్మ

## కార్పొరేటర్ అనీల్ కుమార్ యాదవ్

**బాలాపూర్, అక్టోబర్ 11 (నిఘా న్యూస్):** పూలను పూజించి ప్రకృతిని ప్రేమించే ఏకైక పండుగ మన బతుకమ్మ పండుగని మీర్పేట్ కార్పొరేషన్ కార్పొరేటర్ అనిల్ కుమార్ యాదవ్ అన్నారు. మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని మంత్రాల చెరువు దగ్గర మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ సంబరాల కార్యక్రమాలలో ముఖ్య అతిథులుగా కార్పొరేషన్ 16వ డివిజన్ కార్పొరేటర్ ఎనుగుల అనిల్ కుమార్ యాదవ్, కర్మాన్ ఘాట్ దేవస్థానం డైరెక్టర్ మేకల యాదగిరి, జిల్లెల్లగూడ మాజీ ఎంపీటీసీ సభ్యురాలు ఎనుగుల అనిత అనిల్ కుమార్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో16వ డివిజన్లోని శ్రీ సాయి కృపా నగర్ కాలనీ, జయభారత్ నగర్ కాలనీ,



విజయపురి కాలనీ, పాశ్ కాలనీ ఫేస్ 2, సాయి సామ్రాట్ నగర్ కాలనీ దాసరి నారాయణరావు కాలనీ వివిధ కాలనీల వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు, వివిధ కాలనీల వాసులు, మున్నూరు కాపు సంఘం కార్యవర్గ సభ్యులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉత్తమమైన బతుకమ్మలకు బహుమతులను, ఈ ఉత్సవాలలో తీసుకువచ్చిన ప్రతి బతుకమ్మకు కన్సోలేషన్ బహుమతులు తన స్వంత ఖర్చులతో కార్పొరేటర్ అనిల్ యాదవ్ ముఖ్య అతిథుల ద్వారా అవార్డు గ్రహీతలకు బహుమానాలు అందించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ అనిల్ యాదవ్ మాట్లాడుతూ ప్రతిరోజు దేవున్ని పూవ్వులతో పూజ చేస్తామని కానీ పువ్వులనే పూజించే రోజు బతుకమ్మ పండుగ అని, మన తెలంగాణ రాష్ట్రంలో ఎంతో ప్రసిద్ధిగాంచిన పండుగ బతుకమ్మ పండుగ అని కొనియాడారు.

## హాల్దీ వాగు లిఫ్ట్ ఇరిగేషన్ పంపుకు గద్దర్ పేరు





**తూప్రాన్, అక్టోబర్ 11 (నిఘా న్యూస్):** తూప్రాన్ పురపాలక సంఘ పరిధిలో హల్ది వాగు పైన లిఫ్ట్ ఇరిగేషన్ పంప్ హౌస్ కు గద్దర్ లిఫ్ట్ ఇరిగేషన్ పంపు అని నామకరణం అభినందనీయం. తూప్రాన్ మున్సిపల్ చైర్ పర్సన్ మామిండ్ల జ్యోతి ముదిరాజ్ ప్రత్యేక చొరవ తీసుకొని ఈ ఇరిగేషన్ సంస్థకు గద్దర్ నామకరణం చేయడం పట్టణ ప్రజలు గర్వించదగ్గ విషయం. నూతనంగా గద్దర్ జ్ఞాపకార్థంగా ఉన్న భవన సముదాయానికి నూతన ఒరవడి సంతరించుకునేలా రంగులను వేయించి మరమ్మత్తులు చేయించి అందంగా ఆహ్లాదకరంగా తయారు చేయడం జరిగింది. ముందు భాగం ఖాళీ స్థలంలో అందమైన పూల మొక్కలను ఏర్పాటు చేసి నందనవనంగా తీర్చిదిద్దడం పట్ల సర్వత్ర హర్షం వ్యక్తం అవుతుంది.

## మున్సిపల్ మైదానంలో రావణ దహనానికి సర్వం సిద్ధం



**ఉప్పల్, అక్టోబర్ 11 (నిఘా న్యూస్):** ఉప్పల్ మున్సిపల్ మైదానంలో దసరా ఏర్పాట్లకు సర్వం సిద్ధమైంది. ఉప్పల్ దసరా ఉత్సవ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు పరమేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో భారీగా ఏర్పాట్లను చేస్తున్నారు. శనివారం సాయంత్రం నుంచే మున్సిపల్ మైదానంలో దసరా ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. సిద్ధమైన రావణ బొమ్మలు. రావణ దహదానికి సర్వం సిద్ధమైంది. రావణ బొమ్మలను సైతం ఏర్పాటు చేయనున్నారు ఏర్పాట్లను శుక్రవారం పరమేశ్వర్‌రెడ్డి, ముఖ్య సలహాదారుడు పాశికంటి నాగరాజు, లింగంపల్లి రామకృష్ణ ,సల్ల ప్రభాకర్ రెడ్డి ,మంద మురళి కృష్ణ రెడ్డితో కలసి పరిశీలించారు.

## గంగ పుత్ర సంఘం ఆధ్వర్యంలో అన్నదానం



**బోడుప్పల్, అక్టోబర్ 11 (నిఘా న్యూస్):** దేవి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 5వ డివిజన్ పరిధిలోని ఎన్ ఐ ఎన్ కాలనీలో గంగ పుత్ర సంఘం మహిళల ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ జరిగినది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బోడుప్పల్ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి అశిస్సులు అందరికీ ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కొత్త కిషోర్ గౌడ్, కుంచాల మధు, పబ్బ సత్యనారాయణ, సురేష్, గణేష్, నాగరాజు, వెంకటేష్, శంకర్, సోమయ్య, భీష్మా చారి, వీణ, జ్యోతి, హేమలత కాలనీ వాసులు పాల్గొన్నారు.



మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో శుక్రవారం సబ్ ఇన్స్పెక్టర్ కే. శ్రీనివాసరావును మండల తెలుగుదేశం యువ నాయకులు ముప్పాళ్ల వెంకట చౌదరి, మండల పవన్ కళ్యాణ్ యూత్ అధ్యక్షులు వినీత్ యాదవ్, టీడీపీ మండల యువ నాయుడు నాగేష్ యాదవ్ కలిసి శాలువాతో సన్మానించి అభినందించారు.
*మద్దిపాడు అక్టోబర్ 11 (నిఘా న్యూస్):*

## ట్యూషన్స్ చెబుతూ... ఉపాధ్యాయులుగా ఎదిగిన అక్కా చెల్లెలు



**అశ్వారావుపేట, అక్టోబర్ 11 (నిఘా న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వారావుపేట మండలం నందమూరి నగర్ కాలనీకి చెందిన గారపాటి వెంకటనారాయణ, జయల ఇద్దరు కుమార్తెలు కావ్య, కవిత ఇద్దరు డీఎస్సీలో ఎస్జిటి ఉద్యోగులుగా నియమితులయ్యారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వీరికి నియామక పత్రాలు అందజేసింది. వీరిది నిరుపేద కుటుంబం వీళ్ళ తండ్రి గారపాటి వెంకటనారాయణ అశ్వరావుపేటలోని పేపర్ బోర్డులో వర్కర్ గా పనిచేసేవారు. అతని అనారోగ్యం కారణంగా ఇంటి వద్దనే ఉండేవారు, వారి పిల్లలైనా కావ్య కవితలు స్థానిక వి కే డి వి ఎస్ ఆర్ కళాశాలలో చదువుకుంటూ సాయంత్రం పిల్లలకు ట్యూషన్ చెప్పూ, ప్రైవేట్ స్కూల్ టీచర్స్ గా ,విద్యా వాలంటీర్స్ గా పనిచేశారు. మొదటి నుండి టీచర్ అవ్వాలనే వారి తల్లిదండ్రుల యొక్క కోరికను వారి దృఢ సంకల్పంగా మార్చుకుని. ఎంతో కష్టపడి చదివారు. అందుకు ఫలితంగా తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన 2024 డీఎస్సీ ఫలితాలలో గారపాటి కావ్య ర్యాంక్ 102, గారపాటి కవిత ర్యాంక్ 186 అద్భుతమైన ర్యాంకులు సాధించి ప్రభుత్వ ఉద్యోగులుగా నియమితులయ్యారు. వారు సాధించిన విజయం పట్ల తల్లిదండ్రులు, బంధువులు, గురువులు హర్షం వ్యక్తం చేశారు.

## నిత్యావసరాల ధరలు పెంచిన కూటమి ప్రభుత్వం



### మాజీ ఎమ్మెల్యే, వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు

**ప్రొద్దుటూరు, అక్టోబర్ 11 (నిఘా న్యూస్):** కూటమి ప్రభుత్వం పండుగ పూట నిత్యావసర సరుకుల ధరలు అమాంతం పెంచేసిందని మాజీ ఎమ్మెల్యే, వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక ఆర్ట్స్ కాలేజ్ రోడ్డు నందు గల వీధులలో నిత్యవసర వస్తువుల ధరల పెంపుపై వినూత్న రీతిలో ప్రజల వద్దకు వెళ్లి పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలను ప్రజలకు క్లుప్తంగా వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూచంద్రబాబు ప్రభుత్వం నిత్యవసర ధరలు పెంచి మోదుడే మోదుడు అంటూ ప్రజలపైన భారం మోపిందని దుయ్యబట్టారు. పండుగ పూట నిత్యావసర సరుకుల ధరలు అమాంతం పెంచేయడంతో పేద, మధ్య తరగతి ప్రజలు కొనే, తినే స్థితిలో లేరని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ భీమునిపల్లె లక్ష్మిదేవి, వైస్ ఛైర్మన్ పాతకోట బంగారు ముని రెడ్డి, ఆప్కాబ్ మాజీ ఛైర్మన్ మల్లెల ఝాన్సీరాణీ, వైఎస్ఆర్సిపి రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, జేసిఎస్ కన్వీనర్ కల్లూరు నాగేంద్ర రెడ్డి, సోముల వారిపల్లె సర్పంచ్ ప్రశాంతి, కౌన్సిలర్లు వరికూటి ఓబుళరెడ్డి, పాతకోట ముని వంశీధర్ రెడ్డి, నాయకులు గోనా ప్రభాకర్ రెడ్డి, నాయకులు కార్యకర్తలు మహిళా నాయకురాళ్లు పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డిని కలిసిన నీలం మధు

### కుల గణన నిర్ణయం పట్ల కృతజ్ఞతలు



**పటాన్ చెరు, అక్టోబర్ 11 (నిఘా న్యూస్):** దసరా పర్వదినాన్ని పురస్కరించుకుని మెదక్ కాంగ్రెస్ నాయకులు నీలం మధు ముదిరాజ్ శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిశారు. హైదరాబాద్ జుబ్లీహిల్స్ లోని ఆయన నివాసంలో కలిసి పూల మొక్క అందించి సీఎంకు దసరా శుభాకాంక్షలు, బీసీ కులగణన అమలుపై కృతజ్ఞతలు తెలిపారు. బీసీల సామాజిక, ఆర్థిక, కుల సర్వే తక్షణమే ప్రారంభించి 60 రోజులలో పూర్తి చేసి స్థానిక ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు అమలు చేస్తామని తీసుకున్న నిర్ణయం పట్ల నీలం మధు హర్షం వ్యక్తం చేశారు. బీసీలకు రాజకీయంగా అవకాశం కల్పిస్తూ సామాజిక న్యాయం దిశగా పాలన కొనసాగిస్తున్న సీఎం రేవంత్ రెడ్డికి బీసీ ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలిపారు. ఇందిరమ్మ పాలనను గుర్తు చేస్తూ పరిపాలన కొనసాగిస్తూ ప్రజల సంక్షేమం కోసం పాటుపడుతున్న రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి బీసీల సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు. బీసీ కులగణన తర్వాత జరిగే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ప్రజాపాలన కొనసాగిస్తు అమలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను విరివిగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని ముఖ్యమంత్రి రేవంత్ సూచించినట్టు ఆయన చెప్పారు. ముఖ్యమంత్రి సూచనలకు అనుగుణంగా పథకాలను ప్రచారం చేసి కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి సైనికుడిలా పని చేస్తానని నీలం మధు తెలిపారు.

## పండుగ వేళ ప్రైవేటు బస్సుల దోపిడీ

### చోద్యం చూస్తున్న ఆర్టిఏ అధికారులు: సిపిఎం



**ప్రొద్దుటూరు, అక్టోబర్ 11 (నిఘా న్యూస్):** పండుగ వేళ ప్రైవేటు బస్సులు ప్రజలను దోపిడీ చేస్తోంటే ఆర్టిఏ అధికారులు చోద్యం చూస్తున్నారని సిపిఎం పార్టీ కార్యదర్శి సత్యనారాయణ దుయ్యబట్టారు. శుక్రవారం సిపిఎం కార్యాలయంలో విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రైవేటు బస్సులు హైదరాబాదు బెంగళూరు విజయవాడ నుంచి ప్రొద్దుటూరుకి ఒక్కొక్క వ్యక్తి నుంచి 1500 వందలు మొదలుకొని మూడు వేల రూపాయలు, ఆన్ లైన్లో వసూలు చేస్తా ఉన్నారని, పండుగల సందర్భంగా పెద్ద మొత్తంలో వసూలు చేస్తున్నారని, ఏ ఒక్క బస్సు కూడా అధికారులు ఆపి ప్యాసింజర్లను ఎంత పే చేశారని అడిగిన పాపాన పోలేదని వివరించారు. ప్రజలు కడుతున్న పన్నులతో లక్షల జీతాలు తీసుకుంటూ ప్రజల కోసం పనిచేయక పోవడం బాధాకరమని అన్నారు కానీ అధికారులు మామూలు బస్సు ఓనర్ నుంచి తీసుకుంటూ అంటే మూడు నెలలకు ఒకసారి మామూలు తీసుకొని ప్రైవేటు బస్సులను గాలికి వదిలేశారన్నారు. పైగా ఈ చార్జీలు చాలావు అన్నట్లుగా లగేజీలు నింపి గూడ్స్ వెహికల్ మాదిరిగా నడుపుతున్న ప్రైవేటు బస్సులపై చర్యలు తీసుకోవడంలో అధికారులు మౌనంగా ఉన్నారన్నారు. ఈ లగేజీల వలన బస్సు ఏదైనా ప్రమాదానికి గురి అవుతే ప్యాసింజర్ల పరిస్థితి ఏమిటని హెచ్చరించారు. ప్రెస్ మీట్ లో సిపిఎం శాఖ కార్యదర్శి లక్ష్మయ్య శివ పాల్గొన్నారు.



తెలంగాణ రాష్ట్ర పండుగ సద్దుల బతుకమ్మ పర్వదినం సందర్భంగా 5వ డివిజన్ భీమ్ రెడ్డి నగర్ కాలనీ వాటర్ ట్యాంక్ వద్ద జరిగిన సద్దులబతుకమ్మ సంబరాలకు కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథిగా మేయర్ తోటకూర అజయ్ యాదవ్ పాల్గొన్నారు. బి ఎం సి ఆడపడుచుల అందరికీ మేయర్ సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేశారు.
*–మేడిపల్లి, అక్టోబర్ 11 (నిఘా న్యూస్):*

## వృద్ధాశ్రమంలో అన్నదానం




**ప్రొద్దుటూరు, అక్టోబర్ 11 (నిఘా న్యూస్):** ప్రతి ఒక్కరూ వారికి జన్మనిచ్చిన తల్లిదండ్రులను మరువరాదని న్యాయవాది సుమంత్ కుమార్ తెలిపారు. స్థానిక వీరబ్రహ్మేంద్ర స్వామి వృద్ధాశ్రమంలో తన తల్లి దివంగత చంద్రలీలమ్మ వర్ధంతి సందర్భంగా ఆయన శుక్రవారం అన్నదాన కార్యక్రమం చేశారు. అనంతరం మాట్లాడుతూ ప్రతి మనిషి జన్మనిచ్చిన తల్లి తండ్రుల విలువ గుర్తించాలని, ప్రతి ఒక్కరూ వృద్ధులను గౌరవించాలని, వృద్ధులను నిర్లక్ష్యం చేయకూడదు అని కోరారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు బాలాజీ, మస్తాన్, దినేశ్ పాల్గొన్నారు.

## జమ్ములమ్మ ఆలయంలో అన్నదానం



**ప్రొద్దుటూరు అక్టోబర్ 11 (నిఘాన్యూస్):** బుడగజంగం కాలనీలో వెలసిన శ్రీశ్రీశ్రీ జమ్ములమ్మ పరమేశ్వరీదేవి ఆలయం నందు శుక్రవారం బుడగజంగం కమిటీ ఆధ్వర్యంలో దేవీ నవరాత్రుల సందర్భంగా ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్న అన్నదానంలో భాగంగా ఈ సంవత్సరం ఐదు వేల మంది భక్తులకు అన్నప్రసాదం అందజేశారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు పాల్గొని అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరికీ కలగాలని ప్రార్థించారు.

## మానసిక ఒత్తిడిని జయించాలి



**వికారాబాద్, అక్టోబర్ 11 (నిఘా న్యూస్):** ఆధునిక యుగంలో హడావిడిగా జీవనం కొనసాగిస్తున్న తరుణం. కావున మనిషి ఒత్తిడికి గురి కాకుండా ఆరోగ్య వాతావరణంలో ప్రశాంతంగా జీవనం గడపడానికి అలవాటు చేసుకుని, ప్రజలందరూ సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలని వికారాబాద్ జిల్లా కేంద్రంలోని జనరల్ ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ ప్రొఫెసర్ రామచంద్రయ్య ఆకాంక్షించారు. డాక్టర్లకు, వైద్య సిబ్బందికి, ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు.

## ఆరోగ్యం జీవన విధానం కావాలి

### డిసిహెచ్ఎస్ డాక్టర్ రాజేంద్రనాథ్



**హైదరాబాద్, అక్టోబర్ 11 (నిఘా న్యూస్):** యాంత్రిక జీవనంలో ప్రతి ఒక్కరు ఆరోగ్యంపై శ్రద్ధ వహించవలసిన అవసరం ఉందని, ఆరోగ్య నియమావళి ఆవశ్యకతను హైదరాబాద్ డి.సి.హెచ్.ఎస్ అధికారి డాక్టర్ రాజేంద్రనాథ్ వెల్లడించారు. వాతావరణం లో ఏర్పడే మార్పులను బట్టి, మన జీవనశైలి ఎప్పటికప్పుడు మార్చుకోవాలని తద్వారా, తదితర అనారోగ్య సమస్యలు ఏర్పడవని తెలిపారు. ఆరోగ్యంగా ఉండడానికి అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. అందరూ ఆరోగ్య సూత్రాలను పాటించి, ప్రజలందరూ సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని ఆకాంక్షించారు.

## కేసీఆర్ ను కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే



**మల్లాపూర్, అక్టోబర్ 11 (నిఘా న్యూస్):** మాజీ ముఖ్యమంత్రి బిఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు ని ఎర్రవెల్లి లోని ఆయన ఫాం హౌస్ లో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా కలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఅర్ఎస్ నాయకులు కాసం మహిపాల్ రెడ్డి, దయాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సొత్తు స్వాధీనం: దొంగ అరెస్ట్




**పెబ్బేరు, అక్టోబర్ 11 (నిఘా న్యూస్):** గత రెండు నెలలుగా పగటి సమయంలో తాళం వేసిన ఇళ్లలో దొంగతనాలకు పాల్పడుతున్న దొంగను పట్టుకున్న సంఘటన శుక్రవారం పెబ్బేరు పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్ఐ హరిప్రసాద్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం వనపర్తి జిల్లా పెబ్బేరు మున్సిపాలిటీ కేంద్రంలో గత రెండు నెలల నుంచి పగటి సమయంలో దొంగతనాలు చేస్తున్న కంసలి బ్రహ్మయ్య అనే వ్యక్తిని శుక్రవారం వాహనాలు తనిఖీ చేస్తుండగా అనుమానం వచ్చి పోలీసులు పట్టుకున్నట్టు ఎస్సై తెలిపారు. పెబ్బేరు పట్టణ పరిధిలో మూడు దొంగతనాలు కొత్తకోట పోలీస్ స్టేషన్ పరిధిలో ముమ్మాలపల్లి గ్రామంలో రెండు దొంగతనాలు చేసినట్లు తెలిపారు.నిందితుని దగ్గర నుంచి మొత్తం 2 లక్షల 60 వేల నగదు,2 కాళ్ళ పట్టీలు,2 కమ్మలు,ఉంగరం దొంగ నుంచి స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. నిందితుడ్ని పోలీసుస్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఎస్ఐ హరిప్రసాద్ రెడ్డి తెలిపారు. ఇటు కేసును చేదించడంలో కృషిచేసిన కానిస్టేబుల్ వెంకట్రాములు, నరసింహులు, కృష్ణను ఎస్ఐ అభినందించారు.

## వేములవాడలో వ్యభిచార నిర్వాహకుడి అరెస్ట్

**సిరిసిల్ల, అక్టోబర్ 11 (నిఘా న్యూస్):** వేములవాడ పట్టణంలోని అయ్యప్ప కాలనీ ఎదురుగా మెయిన్ రోడ్డు పక్కన ఒక ఇంటిలో వ్యభిచారం నిర్వహిస్తున్నారని పక్కా సమాచారంతో వేములవాడ పట్టణ పోలీసులు ఆ ఇంటి పై రైడ్ చేయగా వెస్ట్ బెంగాల్ కు చెందిన ఒక మహిళ తో మల్లె రత్నయ్య అనే వ్యక్తి అతని ఇంటిలో వ్యభిచారం నిర్వహిస్తూ పట్టుబడ్డాడు. కండోమ్ ప్యాకెట్లు బెడ్ షీట్లు రెండు వేల రూపాయల నగదు సీజ్ చేయడం జరిగింది. రత్నయ్య స్వస్థలం నెల్లూరు జిల్లా కాగా వెస్ట్ బెంగాల్ కు చెందిన మహిళను నెల్లూరు కి రప్పించి అక్కడినుండి నుండి వేములవాడకు రప్పించి ఇక్కడ విటులను రప్పించి డబ్బులు సంపాదిస్తున్నట్టుగా విచారణలో ఒప్పుకోవడం జరిగింది. మహిళను సఖీ సెంటర్ కు తరలించి, వ్యభిచారం నిర్వహిస్తున్న రత్నయ్యపై కేసు నమోదు చేసి అరెస్టు చేసి రిమాండ్ కి తరలించడం జరిగింది. పవిత్రమైన దేవాలయం ఉన్న వేములవాడ పట్టణంలో ఇట్లాంటి అసాంఘిక కార్యకలాపాలకు ఎవరైనా పాల్పడినట్లయితే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అవసరమైతే వాళ్లపై పీడీ యాక్ట్ కూడా నమోదు చేయడం జరుగుతుందని, ఎట్టి పరిస్థితిలో ఇట్లాంటి అశ్లీల కార్యక్రమాలను సహించేది లేదని, వేములవాడ పవిత్రతను కాపాడటంలో పట్టణ ప్రజలందరూ ఇలాంటి అశ్లీల కార్యక్రమాలకు సంబంధించిన సమాచారం ఉన్నట్లయితే పోలీసులకు వెంటనే తెలుపాలని వేములవాడ పట్టణ ఇన్చార్జి సిఐ శ్రీనివాస్ కోరారు.

## ఘనంగా విద్వాన్ సింగరాజు శత జయంతి



**తిరుపతి, అక్టోబర్ 11 (నిఘా న్యూస్):** విద్వాన్ సింగరాజు సచ్చిదానంద శత జయంతిని పురస్కరించుకొనిశుక్రవారం స్థానిక బీమాస్ రెసిడెన్సి హొటల్లో సింగరాజు శిష్య బృందం హాజరు కాగా ఘనంగా జయంతోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ తిరుపతి ఎమ్మెల్యే,టీటీడీ చైర్మన్ భుమన కరుణాకర్ రెడ్డి, విశిష్ట అతిధి గా ఆచార్య జిఎస్ఆర్ కృష్ణమూర్తి, భారతీయ విద్యాభవన్ డైరెక్టర్ సత్యనారాయణ రాజు, సచ్చిదానందం కుటుంబ సభ్యులు కుమారులు డాక్టర్ వెంకట కుమార్ తదితరులు హాజరై కార్యక్రమాన్ని దిగ్విజయవంతం చేశారు. సింగరాజు ప్రియ శిష్యులు స్టేజిపై వారి చిన్ననాటి రోజుల్లో గురువు సచ్చిదానంద తోటి అనుబంధాన్ని అనుభవాలను సభికులతో పంచుకుంటూ గతాన్ని నెమరు వేసుకున్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో ఎడ్లబండ్ల ర్యాలీ

### హాజరైన జిల్లా బిజెపి అధ్యక్షులు ప్రతాపరామకృష్ణ



**వేములవాడ, అక్టోబర్ 11 (నిఘా న్యూస్):** దసరా పండగ సందర్భంగా ముందస్తు వేడుకలను జరిపారు. పాడి పంటలు చేతకు రావాలి, రైతులు ఆనందంగా ఉండాలని అన్నారు. వేములవాడ పట్టణములో జమ్మి చెట్టు వద్దనుండి పురవిధుల గుండా ఎడ్లబండ్ల ర్యాలీని బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మన సాంప్రదాయాలు సంస్కృతులు ప్రతి సంవత్సరం లాగానే వచ్చే భవిష్యత్ తరాలకు ఇలాంటి కార్రృమాలను పరిచయం చేసేందుకు బీజేపీ పెద్ద పీట వేస్తుందని ప్రతి ఒక్కరు దసరా పండగ సంతోషంగా జరుపుకోవాలన్నారు.

# ఎమ్మెల్యే పేరుతో తమ్ముడి అక్రమ వసూళ్లు

### మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి ఆరోపణలు

**తాండూరు, అక్టోబర్ 11 (నిఘా న్యూస్):** అభివృద్ధి చేస్తారని తాండూర్ నియోజకవర్గ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి నమ్మి ఓట్లు వేస్తే ఎమ్మెల్యే బ్రదర్ అక్రమ వ్యాపారం చేయడం, అక్రమ వ్యాపారుల దగ్గర వసూళ్లు చేసే పర్వం కొనసాగిస్తున్నారని మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి మండిపడ్డారు. తాండూరు పట్టణ కేంద్రంలోని మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి నివాసంలో మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి అధ్యక్షతన విలేకరులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాండూరులో గత ఎన్నికలలో కాంగ్రెస్ ఎమ్మెల్యే గెలిచినా అనంతరం అభివృద్ధి




చేస్తారనుకుంటే అభివృద్ధిని విస్మరించి ప్రతిపక్షాలను విమర్శించడం ఎంతవరకు సమంజసం అని వారు ప్రశ్నించారు. ఎమ్మెల్యే బ్రదర్ ఎర్ర మట్టి వ్యాపారం, ఇసుక మాఫియా అక్రమార్కుల దగ్గర వసూళ్లు ఇదే తంతు కొనసాగిస్తున్నారని వెల్లడించారు. దీపావళి పర్వదినం అయిన తర్వాత ప్రజల పక్షాన ఉండి ప్రజలకు ఏ సంక్షేమ పథకాలు అందిస్తున్నారో చెప్పండి అంటూ ఎమ్మెల్యేను నిలదీస్తామని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం లో తాండూర్ లో జరుగుతున్న అభివృద్ధి శూన్యమని స్పష్టంగా వెల్లడించారు. శాసనమండలి చీఫ్ విప్ మహేందర్ రెడ్డి విషయానికి వస్తే టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని మోసం చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారని, ప్రజలు వారికి నమ్మే పరిస్థితిలో లేరని అన్నారు. నియోజకవర్గ ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ మాజీ చైర్మన్ రాజు గౌడ్, తాండూరు పట్టణ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అప్పు, బషీరాబాద్ మండల టిఆర్ఎస్ పార్టీ నాయకులు రాజు రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ ను జీవితాంతం గుర్తుంచుకుంటాం

### ఏపీ దర్శన్ కు వెళ్లి వచ్చిన విద్యార్థులు

**కడప, అక్టోబర్ 11 (నిఘా న్యూస్):** విజ్ఞానంతో కూడిన విహారయత్రకు పంపించి మాలో నూతన ఉత్సాహాన్ని కలిగించిన జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి కి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియచేసుకుంటున్నాం. ఈ విజ్ఞాన విహారయాత్ర మా జీవితంలో ప్రత్యేకమని ఇందుకు కారణమైన జిల్లా కలెక్టర్ ను జీవితాంతం గుర్తుంచుకుంటామని "ఏపీ దర్శన్" (విజ్ఞాన విహారయాత్ర) కు వెళ్లి వచ్చిన విద్యార్థులు ముక్తకంఠంతో అన్నారు. స్వర్ణాంధ్ర -2047 "ఏపీ దర్శన్" (విజ్ఞాన విహారయాత్ర) వారం రోజుల పాటు రాష్టంలోని వివిధ ప్రదేశాలను కడప నుండి అరకు వరకు సంతోషంగా సందర్శించి 500 మంది పదో తరగతి విద్యార్థులు శుక్రవారం కడపకు చేరుకున్నారు. వీరిని జిల్లా విద్యా శాఖాధికారులు, ఉపాధ్యాయులు విద్యార్యులను రిసీవ్ చేసుకుని వారి వారి తల్లిదండ్రుల ద్వారా వారి స్వస్థలాలకు పంపడం జరిగింది. "ఏపీ దర్శన్" పేరుతో జిల్లా నుండి ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 500 మంది విద్యార్థులను ఈ నెల 4వ తేదీ నుండి 11వ తేది వరకు శ్రీకాళహస్తి, శ్రీహరికోట, పులికాట్ సరస్సు, కొండవీడు కోట, అమరావతి బౌద్ధ క్షేత్రాలు,



విజయవాడ, అన్నవరం, సింహాచలం, విశాఖపట్నం, కాకినాడ, బొర్రగుహలు, పోలవరం, అరకు లోయ ప్రాంతాలకు విజ్ఞాన విహార యాత్రకు జిల్లా కలెక్టర్ పంపిన విషయం విదితమే.

# మృతి చెందిన మెడికల్ షాప్ యజమాని



### 52 వేల సాయం అందజేసిన మెడికల్ షాప్ మిత్రులు

**బాలాపూర్, అక్టోబర్ 11 (నిఘా న్యూస్):** ఇటీవల రంగారెడ్డి జిల్లా బాలాపూర్ క్రాస్ రోడ్డులో ఉన్న వైష్ణవి మెడికల్, జనరల్ స్టోర్స్ కెమిస్ట్ బాలముకుంద్ అకాల మరణంతో ఆయన కుటుంబాన్ని ఆదుకునేందుకు ఇచ్చిన పిలుపు మేరకు ఉపాధ్యక్షులు కె.గణేష్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ గౌస్ సహకారంతో సేవా దృక్పథంతో కొంతమంది మెడికల్ షాప్ యజమానులు విరాళాలు అందజేయగా సుమారు 52 వేల రూపాయలు సమకూరగా షాప్ యజమాని సతీమణి అలిని జయలక్మికి అందజేసినట్లుగా రంగారెడ్డి జిల్లా కెమిస్ట్, డ్రగ్గిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు డా పెండెం కృష్ణ కుమార్ తెలిపారు. జిల్లా ఉపాధ్యక్షులు, బాలాపూర్ అధ్యక్షులు గణేష్, రాజు, బాలాపూర్ ట్రెజరర్ సురేష్, ఇంద్రా రెడ్డి, మహమ్మద్ అబ్దుల్ గఫార్ ఖాన్ దాతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దాతలు గణేష్, శ్రీ సాయి విఘ్నేశ్వర మెడికల్ ఏజెన్సీస్, గౌస్ లు సకాలంలో స్పందించి సహృదయంతో విరాళం అందజేసిన దాతలకు జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు డా పెండెం కృష్ణ కుమార్ కెమిస్ట్ లకు కృతజ్ఞతలు తెలిపారు.

# రైతు వ్యతిరేకి ముఖ్యమంత్రి చంద్రబాబు

**కడప, అక్టోబర్ 11 (నిఘా న్యూస్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు పూర్తిగా రైతు వ్యతిరేకి అని రైతుసేవా సమితి కడప జిల్లా అధ్యక్ష ,కార్యదర్శులు ఏవి.రమణ కొవ్వూరు మస్తాన్ రావులు తెలిపారు. కడపలో రైతు సేవా సమితి కడప నియోజకవర్గ నాయకులు బలిజేపల్లి శ్రీనివాసులతో కలిసి మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్నికల ప్రచారంలో రైతులకు రైతు భరోసా క్రింద రాష్టంలో మా ప్రభుత్వం అధికారం లోకి వస్తే నుండి ప్రభుత్వం నుండి ప్రతి రైతుకు 20 వేల రూపాయలు రైతు భరోసా అందజేస్తామని హామీ ఇచ్చి రాష్టంలో



ప్రభుత్వం ఏర్పడి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి నాలుగు నెలలు పూర్తవుతున్న ఇప్పటివరకు రైతులకు ఒక్క రూపాయి కూడా అందజేయక పోగా ఏ సమయంలో అందజేస్తాం అనేది కూడా తెలియజేయక పోవడం దారుణమని అన్నారు. చంద్రబాబు గతంలో వ్యవసాయం దండగ అని రైతును చిన్నచూపు చూశారని ఇప్పుడు కూడా ప్రచారంలో ఒక విధంగా అధికారంలోకి వచ్చినాక రైతుకి ఇచ్చిన హామీపై స్పందించక పోవడం చూస్తే ఈ పరిపాలన కాలంలో రైతుకు ఎటువంటి సహకారం అందించే ఆలోచన లేనందున రాష్ట్ర వ్యాప్తంగా రైతులు పార్టీలకతీతంగా తమ హక్కుల కోసం ఐకమత్యంగా ముందుకు వచ్చి ఉద్యమించి తమ హామీని అమలు చేయించుకోవాలని రమణ కోరారు.

# బతుకమ్మ విజేతలకు బహుమతుల ప్రధానం



**వరంగల్, అక్టోబర్ 11 (నిఘా న్యూస్):** వరంగల్ నగరంలోని రంగసాయిపేటలో గురువారం బెస్తం చెరువు దగ్గర సద్దుల బతుకమ్మ పండుగ కాకతీయ సేవా సమితి ఆధ్వర్యంలో రాత్రి బతుకమ్మ పోటీల ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వరంగల్ బిజెపి జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ స్థానిక 42వ డివిజన్ కార్పొరేట కార్పొరేటర్ గుండు చందన హాజరై గెలుపొందిన విజేతలకు బహుమతి ప్రధానం చేశారు అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ ఆడపడుచులకు సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు మన తెలంగాణ సంస్కృతిలో మహిళలకు ప్రథమ పండుగగా ఘనంగా జరుపుకుంటారు వివిధ రకాల పూలతో బతుకమ్మలను తయారు చేసుకొని కాకతీయ సేవా సమితి నిర్వహించే బతుకమ్మ పోటీలను సంప్రదాయాలను వెలికి తీసేందుకు స్వచ్ఛంద సంస్థలు ఇలాంటి కార్యక్రమాలు చేపట్టాలని వారు అన్నారు న్యాయ నిర్ణీతలుగా ఎలుగు రవికుమార్ జక్కం దామోదర్ కోలా రాము మారుపాటి వెంకట్ చెక్క కళ్యాణ్ సింగారపు శ్రీనివాస్ పాకాల రవీ న్యాయ నిర్ణీతలుగా వ్యవహరించారు. అనంతరం గెలుపొందిన విజేతలు ప్రథమ బహుమతి పున్నం సునీత ద్వితీయ బహుమతి ఆవునూరు శ్రావణి తృతీయ పల్లకొండ యాకలక్ష్మి కన్సోలేషన్స్ ఆవునురు స్వరూప దామరుప్పుల శ్రీజ ఆవునూరి సుభద్ర సదాలక్ష్మి చెట్ల రమ్య బతుకమ్మ పాటల పోటీల విజేతలు ప్రథమ గ్రూప్ శంకేసి రాధిక ద్వితీయ గ్రూప్ శంకేసి చిన్న రమాదేవి తృతీయ గ్రూప్ కవటం మల్లికాంబ కన్సోలేషన్స్ అడుప లలిత పల్లకొండ యాక లక్ష్మి కన్నెబోయిన రమాదేవి రావుల రేణుక మునుకుంట్ల రజిని షేర్ల సోనీ రావుల దీపికకు ముఖ్య అతిథులు బహుమతి అందించారు. ఈ కార్యక్రమంలో బక్కి రవి బక్కి రంజిత్ తాళ్ల పెల్లి అర్జున్ ఆరే కార్తీక్ కొండ్రెడ్డి నవీన్ రెడ్డి ముత్తినేని రామ్మూర్తి దామర కొండ కరుణాకర్ కర్నే రవీందర్ పోకల ఈశ్వర్ కాకతీయ సేవా సమితి అధ్యక్షులు మండల నరసింహా రాములు ప్రధాన కార్యదర్శి కత్తెరపల్లి వేణు కోశాధికారి బొల్లెపల్లి రాజు కార్యవర్గ సభ్యులు కెడల చంద్రశేఖర్ పెద్దరాజు రాజశేఖర్ దున్నాల నాగేశ్వరరావు మామునూర్ పోలీస్ సిబ్బంది అగ్నిమాపక సిబ్బంది ఎలక్ట్రిసిటీ సిబ్బంది కార్పొరేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సైదాబాద్ లో సద్దుల బతుకమ్మ వేడుకలు



**సైదాబాద్, అక్టోబర్ 11 (నిఘా న్యూస్):** సైదాబాద్ డివిజన్ పరిధిలోని సైదాబాద్ కాలనీ అంబేద్కర్ స్టాచు దగ్గర శక్తీ యూత్ అసోసియేషన్ వారీ ఆధ్వర్యంలో జరిగిన బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించారు. శ్రీ శక్తీ యూత్ అసోసియేషన్ మండపంలో, విగ్రహా ప్రతిష్ఠ పూజా కార్యక్రమాలు, దేవీ నవరత్రులు ఘనంగా నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక మహిళలలు, పిల్లలు పెద్ద ఎత్తున పాల్గొని తిరొక్క పూలతో పేర్చిన్న బతుకమ్మ చుట్టూ తిరుగుతూ కోలాటం నృత్యాలు అందరిని ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ పాల్గొన్నారు.



**కారేపల్లి గ్రామపంచాయతీలో మాజీ వార్డు సభ్యులు, జిల్లా మైనార్టీ నాయకులు ఎస్కే గౌసుద్దీన్ శుక్రవారం మహిళలకు విజయదశమి పండుగ సందర్భంగా చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గౌసుద్దీన్ మాట్లాడుతూ కారేపల్లి పంచాయతీ ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు తెలుపుతూ,మహిళలకు విజయదశమి సందర్భంగా చీరలు పంపిణీ చేశారు.**

**-కారేపల్లి, అక్టోబర్ 11 (నిఘా న్యూస్):**

## రంగశాయిపేటలో నేడు రావణవధ

**వరంగల్, అక్టోబర్ 11 (నిఘా న్యూస్):** వరంగల్ నగరంలోని 42వ డివిజన్లో విజయదశమి పండుగ శనివారం సాయంత్రం రంగశాయిపేటలోని మహం కాళి గుడి ఆవరణలో నిర్వహించే రావణవధ కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని దసరా ఉత్సవ సమితి అధ్యక్షులు గుండు పూర్ణచందర్ ప్రధాన కార్యదర్శి




దామర కొండ కరుణాకర్ అన్నారు 36 ఫీట్ల రావణ ప్రతిమను ఏర్పాటు చేస్తున్నామని గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం మిరిమిట్లు గొలిపే బాలసంచాలతో పాటు సంస్కృతిక, ఆర్కెస్ట్రా ప్రోగ్రాంలను కూడా ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఉత్సవసమితి ప్రధాన కార్యదర్శి దామెరకొండ కరుణాకర్ మాట్లాడుతూ దసరా పండుగ రోజున సాయంత్రం ఉత్సవ సమితి బాధ్యులచే శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి సీతారాముల చిత్రపటాన్ని తీసుకొని ఊరేగింపుగా మహంకాళి మైదానానికి చేరుకుంటారని అన్నారు.ఈ రావణవద కార్యక్రమానికి రంగశాయిపేట, శంభునిపేట ప్రాంతాలతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల నుండి అన్ని కాలనీల నుండి ప్రజలు మహిళలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు.




**న్యూ నల్లకుంట హనుమాన్ దేవాలయం వద్ద సద్దుల బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. జరిగింది ఈ వేడుకల్లో పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొని అందమైన పువ్వులతో బతుకమ్మలను పేర్చి వాటి చుట్టూ తిరుగుతూ పాటలు పాడారు. ఈ కార్యక్రమంలో నల్లకుంట డివిజన్ కార్పొరేటర్ అమృత ముఖ్యఅతిథిగా పాల్గొని మహిళలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకుడు ఎస్.శ్రీనివాస్, పదాధికారులు పాల్గొన్నారు.**

***-అంబర్ పేట్, అక్టోబర్ 11 (నిఘా న్యూస్)***

## వరద బాధితులకు దుస్తుల పంపిణీ



**అనంతగిరి, అక్టోబర్ 11 (నిఘా న్యూస్):** అక్టోబర్ 11 కో దాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి ఆదేశాలతో అనంతగిరి మండలంలోని గొండ్రియాల, చన్నుపల్లి, కిష్టాపురం గ్రామాలకి వరద బాధితుల సహాయార్థం దుస్తులను అందజేస్తున్న కాంగ్రెస్ నాయకురాలు దేవర పల్లి మల్లీశ్వరి ఈ కార్యక్రమంలో అనంతగిరి మండల పార్టీ అధ్యక్షులు ముస్కు శ్రీనివాసరెడ్డి గొండ్రియల గ్రామ శాఖ గొట్టేముక్కల బాబురావు మండల కార్యదర్శి నెల్లూరి వెంకటప్పయ్య, బండ్ల మల్లయ్య, ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కలకొండ కోటేశ్వరరావు, చెన్నుపాటి పుల్లయ్య, కలకొండ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



సింగరేణి మండలం లోఅన్ని గ్రామాల్లో ఎమ్మెల్యేరాందాస్ నాయక్ మంత్రి పొంగులేటి సహకారంతో ప్రతి సమస్య పరిష్కరిస్తామని కాంగ్రెస్ నాయకులు తిరుపతి రావు అన్నారు. కారేపల్లి బిసి కాలని లో తిరిగి ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ నాయకులు తోగర శ్రీను రాబోతు రమేష్ వాసు వెంకన్నసాయి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

*-కారేపల్లి, అక్టోబర్ 11 (నిఘా న్యూస్):*

## శాంతియుతంగా దసరా వేడుకలు జరుపుకోవాలి

### ముస్తాబాద్ ఎస్ఐ గణేష్




**ముస్తాబాద్, అక్టోబర్ 11 (నిఘా న్యూస్):** శాంతియుత వాతావరణంలో దసరా వేడుకలు జరుపుకోవాలనిరాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల ఎస్ఐ గణేష్ ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రశాంతంగా దసరా పండగను జరుపుకోవాలని,ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా వేడుకలు నిర్వహించుకోవాలని, పోలీసులకు ప్రజలు సహకరించాలని సూచించారు. దసరా సందర్భంగా ప్రత్యేక పోలీసు బందోబస్తు నిర్వహించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలను రాత్రి కూడా నిర్వహించడం జరుగుతుందని, వాహనదారులు సహకరించాలని సూచించారు. ఎవరూ కూడా మద్యం సేవించి వాహనాలు నడుపరాదని ఎవరైనా నిబంధనలను అతిక్రమిస్తే చట్టపరంగా చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ సందర్భంగా మండల ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలియజేశారు.

## దసరాను ప్రశాంతంగా జరుపుకోవాలి

### ఎస్ఐ శీలం లక్ష్మణ్



**ధర్మపురి, అక్టోబర్ 11 (నిఘా న్యూస్):** నియోజకవర్గంలోని విజయ దశమి దసరా సందర్భంగా ధర్మారం మండల ప్రజలకు ఎస్సై శీలం లక్ష్మణ్ దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు దసరా వేడుకలను కలిసి మెలిసి ఆనంద ఉత్సావాలతో జరుపుకోవాలని సూచించారు. మండలంలోని వివిధ గ్రామాలలో నెలకొల్పిన శ్రీ దుర్గ భవాని అమ్మవారి విగ్రహాల నిమజ్జన కార్యక్రమాన్ని ఎలాంటి అవాంఛనియ సంఘటనలు జరగకుండా ఆయా గ్రామాలలో ప్రశాంత వాతావరణంలో పూర్తి చేయాలని కోరారు.నిమజ్జనం సందర్భంగా డీజే సౌండ్లకు అనుమతి లేదని తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ శీలం లక్ష్మణ్ హెచ్చరించారు.



అంబర్ పేట పోచమ్మ బస్తీలోని స్వామి దయానంద సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ ఉత్సవంలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా గురువారం రాత్రి బతుకమ్మ పాటలతో గౌరమ్మకు పూజలు చేశారు.అనంతరం నిమజ్జనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కే. మంజుల అబ్బగోని వనజ పంజాల స్నేహ, శ్వేత, భావన, మమతా లావణ్య స్వప్న రజని పండాల లావణ్య రంగంపల్లి గాయత్రి వీణ తదితరులు పాల్గొన్నారు.

*-హైదరాబాద్, అక్టోబర్ 11 (నిఘా న్యూస్):*



దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం రాత్రి అంబర్ పేట్ దేవస్థాన సేవా సమితి ఆధ్వర్యంలో మున్సిపల్ గ్రౌండ్ లో నిర్వహించిన దాండియా కార్యక్రమంలో మహిళలతో కలిసి కోలాటం ఆడుతున్న మాజీ ఎంపీ.వి.హనుమంతరావు.

*-అంబర్ పేట, అక్టోబర్ 11 (నిఘా న్యూస్):*

# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆశీర్వదించండి

### ఎమ్మెల్సీ అభ్యర్థి పులి ప్రసన్న హరికృష్ణ

**ముస్తాబాద్, అక్టోబర్ 11 (నిఘా న్యూస్):** రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో తనను ఆదరించి, ఆశీర్వదించి గెలిపించాలని మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్-కరీంనగర్ పట్ట భద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పులి ప్రసన్న హరికృష్ణ కోరారు. సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పులి ప్రసన్న హరికృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటు ఉచిత పట్టభద్రుల ఓటరు నమోదు కేంద్రాన్ని డాక్టర్ చింతోజి శంకర్ చేతుల మీదుగా శుక్రవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అభ్యర్థి పులి ప్రసన్న హరికృష్ణ మాట్లాడుతూ 2021 నవంబర్ లోపు డిగ్రీ పూర్తయిన ప్రతీ ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని,తాను ప్రస్తుతం అసిస్టెంట్ ప్రొఫెసర్గా పని చేస్తున్నానని,పట్ట భద్రతుల భవిష్యత్ కోసమే శాసన మండలికి తాను పోటీ చేస్తున్నానని పేర్కొన్నారు.బాగా చదివి ఎలాంటి ఉద్యోగాలు రాక మానసిక వేదనతో సతమతమవుతున్న నిరుద్యోగులకు కౌన్సిలింగ్ ఇవ్వడంతోపాటు వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయడం కూడా జరిగిందన్నారు.అందుచేతనే విద్యావ్యవస్థ నుండి యువత భవిష్యత్తు మార్పు కోసమే వస్తున్నానని తెలిపారు తనకు యువత



అవకాశం ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో బిసి టియు రాష్ట్ర కార్యదర్శి ఎలమల లక్ష్మణ్ గౌడ్, రిట్కెర్డు ఉపాధ్యాయులు వడ్లకొండ చంద్రం, మల్లేశం, తుమ్మ రాజేందర్, పరశు రాములు, ప్రసాద్ రెడ్డి, శీలం రాజు తదితరులున్నారు.

# జీళ్ళచెరువులో.. ఒకే కుటుంబంలో ముగ్గురికి ఉద్యోగాలు

### అక్కా చెల్లెలను సన్మానించి అభినందించిన మంత్రి

**కూసుమంచి, అక్టోబర్ 11 (నిఘా న్యూస్):** డీఎస్సీ లో ఉద్యోగం పొందిన జీళ్ళచెరువు గ్రామానికి చెందిన మండవ హరికృష్ణ కుమార్తె ప్రియాంక, అలాగే కానిస్టేబుల్ ఉద్యోగం పొందిన రెండవ కుమార్తె ఉదయశ్రీ లను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఘనంగా సన్మానించి అభినందించారు. డీఎస్సీ లో 11వ ర్యాంక్ సాధించి ఉపాధ్యాయ ఉద్యోగం సాధించిన మండవ ప్రియాంక గత రెండు రోజుల క్రితం హైదరాబాద్ లో నియామక పత్రాన్ని అందించారు. కాగా శుక్రవారం కూసుమంచి క్యాంప్ కార్యాలయంకు వచ్చిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని ప్రియాంక, కొత్తగూడెంలో కానిస్టేబుల్ గా పని చేస్తున్న ఆమె సోదరి ఉదయశ్రీ కాంగ్రెస్ పార్టీ నాయకులతో మంత్రిని కలిసి మాట్లాడారు.తండ్రి మండవ హరికృష్ణ ఫారెస్ట్ లో ఉద్యోగం చేస్తుండగా,పెద్ద కుమార్తె ప్రియాంక డీఎస్సీలో ఉపాధ్యాయ పోస్ట్ కు ఎంపికైయ్యారు. ఆమె సోదరి కానిస్టేబుల్ గా పని చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ నాయకులు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.దీంతో స్పందించిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని అభినందించారు. స్వీట్ నోట్లో పెట్టి,శాలువాలు కప్పి ఇంట్లో ముగ్గురు ఉద్యోగం పొందడం సంతోషకరమని మంత్రి ఆనందం వ్యక్తం చేశారు.



అలాగే ఖమ్మం క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ తుంబురు దయాకర్ రెడ్డి, కూసుమంచి క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ బీంరెడ్డి శ్రీనివాసరెడ్డి ఉద్యోగులను అభినందించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ మొక్క ఉపేందర్, కాంగ్రెస్ నాయకులు పెండ్ర అంజయ్య,మాజీ ఎంపీటీసీ మాదాసు ఉపేందర్, ఇంటూరి పుల్లయ్య, చిలకబత్తిని రామారావు, గోపి సింహాద్రి తదితరులు హాజరైయ్యారు.

# ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణం

- **లక్ష్మీపురంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల శంకుస్థాపన చేసిన డిప్యూటీ సీఎం భట్టి**



**ఖమ్మం, అక్టోబర్ 11 (నిఘా న్యూస్):** అంతర్జాతీయ ప్రమాణాలతో పేద విద్యార్థులకు ఉచితంగా విద్య అందించడానికి ప్రజా ప్రభుత్వం లక్ష్మీపురం గ్రామంలో నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల రాబోయే రోజుల్లో ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా ఉంటుందని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. శుక్రవారం ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గం లక్ష్మీపురం గ్రామంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల భవన నిర్మాణానికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. లక్ష్మీపురం గ్రామంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల భవన నిర్మాణానికి ముందే పరిసర గ్రామాలు, ఇతర ప్రాంతాల నుంచి ప్రజలు రావడానికి వీలుగా రోడ్డు సౌకర్యం ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. రూ. 6.20 కోట్ల రూపాయలతో పాతర్లపాడు నుంచి వయా గోవిందపురం మీదుగా లక్ష్మీపురం వరకు, 6.80 కోట్ల రూపాయలతో రేపల్లెవాడ నుంచి లక్ష్మీపురం గ్రామం వరకు రోడ్డు నిర్మాణం పనులు ప్రారంభించి యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తున్నట్లు చెప్పారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో ప్రముఖ పాత్ర పోషించడంతో పాటు అనేక సామాజిక రుగ్మతలపై పోరాటం చేసిన లక్ష్మీపురం పరిసర గ్రామాల ప్రజలకు అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్యను అందించాలన్న సంకల్పంతో ఇక్కడ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల ఏర్పాటు చేసినట్లు వివరించారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో ప్రాణాలకు తెగించి రజాకారులతో పోరాడి ప్రాణాలను అర్పించిన ఆనాటి మహనీయుల త్యాగాలను వృధా పోనివ్వమని వారి ఆశలు ఆకాంక్షలు ఆలోచనలను ప్రజాస్వామిక తెలంగాణలో అమలు చేస్తామని అన్నారు. విశాలాంధ్రలో ప్రజారాజ్యం అన్న ఉద్యమం విజయవంతం కావడానికి కూడా మధిర గడ్డనే తోడ్పాటును అందించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు.

# 15న రాయచోటిలో.. లక్ష్మీ వృద్ధాశ్రమం ప్రారంభం

**రాయచోటి, అక్టోబర్ 11 (నిఘా న్యూస్):** అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణం తిరుపతి నాయుడు కాలనీ, అర్చన విజ్ఞాన్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో 15వ తేదీన లక్ష్మీ వృద్ధాశ్రమంను ప్రారంభిస్తున్నట్లు అర్చన విద్యాసంస్థల అధినేత డా పి మదన మోహన్ రెడ్డి తెలిపారు. ఈ ప్రారంభ కార్యక్రమానికి మంత్రి మండిపల్లె రామ్ ప్రసాద్ రెడ్డి అన్నమయ్య జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఎస్ పి విద్యాసాగర్ నాయుడు, జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్ర తదితర నేతలు, అధికారులు హాజరవుచున్నారన్నారు. ఎటువంటి ఆదరణ లేని 60




ఏళ్ళు పైబడిన వృద్ధులకు ఉచితంగా భోజనం, నివాసం,వైద్యం తదితర అన్ని సౌకర్యాలను ఇక్కడ కల్పించడం జరుగుతుందన్నారు. వృద్ధులకు చేయూతనిచ్చే ఈ వృద్ధాశ్రమం గురించి మీకు తెలిసిన ఎటువంటి ఆదరణ లేని వృద్ధులకు తెలియపరచాలని ఆయన స్వచ్ఛంద సేవ, యువజన,ఉద్యోగ ,ప్రజా సంఘాలకు, ప్రజా ప్రతినిధులకు ఆయన విన్నవించారు. 15 న జరిగే ప్రారంభ కార్యక్రమానికి ప్రముఖులు, ప్రజలు ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా హాజరు కావాలని మదన మోహన్ రెడ్డి కోరారు.



దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గోల్నాక జైస్వాల్ గార్డెన్ లోని శ్రీ మైసమ్మ దేవాలయంలో శుక్రవారం నిర్వహించిన ప్రత్యేక పూజలు కాలనీ రెసిడెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు చింతల శ్రీనివాస్ ముదిరాజ్, చింతల పుష్పలత ముదిరాజ్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవాలయ కమిటీ సభ్యులు దంపతులను ఘనంగా సన్మానించి అమ్మవారి మెమొంటోను అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షుడు రమేష్ గౌడ్, చైర్మన్ ప్రసన్నాంజనేయులు, ప్రధాన కార్యదర్శి యాదవ్ రెడ్డి, సలహాదారు వెంకటేష్ గౌడ్, పురోహితుడు సత్యం పంతులు తదితరులు పాల్గొన్నారు.

*-అంబర్ పేట్, అక్టోబర్ 11 (నిఘా న్యూస్):*

## రతన్ టాటా సేవలు పూడ్చలేని



**తిరుపతి, అక్టోబర్ 11 (నిఘా న్యూస్):** ప్రముఖ పారిశ్రామికవేత్త రతన్ టాటా సేవలు భారతదేశానికి రత్నాలు లాంటివని శ్రీ లక్ష్మీ దిన దయాల్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు దీన దయాల్ పేర్కొన్నారు, శుక్రవారం స్థానిక కార్యాలయంలో జరిగిన రతన్ టాటా చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా దిన దయ్యాలు మాట్లాడుతూ ప్రపంచ దేశాలు గర్వించదగ్గ మహోన్నత వ్యక్తి రతన్ టాటా అని కొనియాడారు, మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ జిల్లా ప్రధాన కార్యదర్శి రాష్ట్రీయ హిందూ వాహిని సంఘటన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండ్రాజు సుకుమార్ రాజు మాట్లాడుతూ సేవలకు మానవత్వం ముఖ్యమని పేర్కొన్నారు వ్యక్తులు ఏ స్థాయిలో ఉన్న సేవ చేయాలనే సంకల్పం ఉన్నట్లయితే భగవంతుడు సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తారని తెలిపారు రతన్ టాటా లేని లోటు భారతదేశం తీవ్రంగా కోల్పోయింది అన్నారు రతన్ టాటా సేవలు చిరస్మరణీయమని కొనియాడారు ఆయనను కలియుగ భీష్మ వీరుడుగా పేర్కొంటూ రతన్ టాటా సేవలను స్మరించుకుంటూ ప్రగాఢ సానుభూతిని వెలుబుచ్చారు.

# వంటనూనెల ప్యాకెట్ల పంపిణీ

### హాజరైన టిడిపి యువ నాయకులు డాక్టర్.లక్ష్మి ప్రసాద్ రెడ్డి

**రాయచోటి, అక్టోబర్ 11 (నిఘా న్యూస్):** రాష్ట్రంలో అధిక ధరల కారణంగా ప్రజలు ఇబ్బంది పడుతుండడంతో రాష్ట్ర ప్రభుత్వం సరసమైన ధరలకు అందుబాటులో ఉండేటట్లు వంటనూనెలకు సంబందించి కొంత మంది ట్రేడర్స్ ను ఏర్పాటు చేయడం జరిగింది ఇందులో భాగంగా వినియోగదారుల వ్యవహారములు ఆహార పౌరసరఫరాల శాఖ వారి ఆధ్వర్యంలో ఈరోజు రాయచోటి టౌన్ లో



ట్రేడర్స్ నందు వినియోగదారులకు ఆయిల్ ప్యాకెట్లు పంపిణీ కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టీడీపి యువ నాయకులు డాక్టర్ల శ్రీ లక్ష్మీప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు. వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రస్తుతం అధిక ధరలతో ప్రజలు ఇబ్బంది పడుతున్న దృష్ట్యా ప్రభుత్వం ఇలాంటి నిర్ణయం తీసుకోవడం చాలా మంచి విషయమని కాబట్టి వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




## అశ్వ వాహనంపై... కల్కి అలంకారంలో శ్రీ మలయప్ప



**తిరుమల, అక్టోబర్ 11) (నిఘా న్యూస్):** తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామివారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో ఎనిమిదో రోజైన శుక్రవారం రాత్రి అశ్వ వాహనంపై కల్కి అలంకారంలో శ్రీ మలయప్పస్వామివారు భక్తులకు దర్శనమిచ్చారు. రాత్రి 7 గంటలకు వాహనసేవ ప్రారంభమైంది. వాహనం ముందు గజరాజులు నడుస్తుండగా, భక్తజన బృందాలు భజనలు, కోలాటాలు వేదమంత్రాలతో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి వాహనసేవ కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూర హారతులు సమర్పించి శ్రీవారిని దర్శించుకున్నారు. ఉపనిషత్తులు ఇంద్రియాలను గుర్రాలుగా వర్ణిస్తున్నాయి. అందువల్ల అశ్వాన్ని అధిరోహించిన పరమాత్మ ఇంద్రియాలను నియమించే నియామకుడు. పరమాత్మను అశ్వ స్వరూపంగా కృష్ణయజుర్వేదం తెలియజేసింది. స్వామి అశ్వవాహనాదిరూఢుడై కల్కి స్వరూపాన్ని ప్రకటిస్తూ కలిదోషాలకు దూరంగా ఉండాలని, నామ సంకీర్తనాదులను ఆశ్రయించి తరించాలని ప్రబోధిస్తున్నాడు. కాగా, బ్రహ్మోత్సవాల్లో చివరి రోజైన ఆదివారం ఉదయం 6 నుండి 9 గంటల వరకు స్వామిపుష్కరిణిలో స్నపన తిరుమంజనం, చక్రస్నానం నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్ స్వామి,శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్ స్వామి,టీటీడీ ఈవో జె.శ్యామలరావు ఆదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి, జెఈవోలు గౌతమి, వీరబ్రహ్మం, సివిఎస్వో శ్రీధర్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

## వీహెచ్ ను సన్మానించిన అంబర్పేట దేవస్థాన సమితి



**అంబర్‌పేట, అక్టోబర్ 11(నిఘా న్యూస్)** దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అంబర్ పేట మహంకాళి అమ్మవారు శుక్రవారం మహిషాసుర మర్ధిని అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా దేవాలయంలో ప్రత్యేక పూజలు, కుంకుమార్చన, చండీ హెూమం జరిగింది. ఈ హెూమంలో దేవస్థాన సేవాసమితి సలహాదారుడు దుర్గా ప్రసాద్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ పద్మావతి దంపతులతో పాటు పలు జంటలు పాల్గొన్నాయి. ఈ కార్యక్రమంలో మాజీ రాజ్యసభ సభ్యుడు వి. హనుమంతరావు ముఖ్యఅతిథిగా పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన సేవాసమితి చైర్మన్ జ్ఞానేశ్వర్ గౌడ్, వైస్ చైర్మన్ లక్ష్మణ్ గౌడ్, చీఫ్ అడ్వైజర్ దుర్గాప్రసాద్ రెడ్డి, అధ్యక్షుడు శంకర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి బింది మల్లికార్జున్ గౌడ్, కార్యదర్శి చెంగలి సుధాకర్, కార్యనిర్వాహక కార్యదర్శి దోమకొండ కిషోర్, కోశాధికారి గడ్డం శ్రీధర్ గౌడ్, మాజీ కార్పొరేటర్ నారాయణస్వామి, చింతల శ్రీనివాస్ ముదిరాజ్, శంభుల శ్రీకాంత్ గౌడ్ , లక్ష్మణ్ యాదవ్,కొటం అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. అంబర్ పేట ఇన్స్పెక్టర్ అశోక్ ఆధ్వర్యంలో దేవాలయం వద్ద గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## కన్నీళ్లు పెట్టుకున్న కిన్నెర మొగులయ్య

### ప్రభుత్వం ఇచ్చిన స్థలంలో నిర్మాణాన్ని కూల్చివేసిన దుండగులు



**అబ్దుల్లాపూర్‌మెట్, అక్టోబర్ 11(నిఘా న్యూస్):** పద్మశ్రీ అవార్డు గ్రహీత కిన్నెర మొగులయ్య కన్నీళ్లు పెట్టుకున్నారు. హైదరాబాద్ , హయత్ నగర్ లో ప్రభుత్వం కేటాయించిన స్థలంలో ఆయన నిర్మించుకున్న కాంపౌండ్ వాల్ ను గుర్తు తెలియని దుండగులు కూల్చేశారు. తనకు అన్యాయం జరిగిందని, దీనిపై ప్రభుత్వం స్పందించాలని ఆయన వేడుకున్నారు. ఈ ఘటనకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు. కాగా పవన్ కళ్యాణ్ భీమ్లా నాయక్ సినిమాకు మొగులయ్య పనిచేశారు.

























Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com